రక్తదానం చేయండి



నవ తెలంగాణ రాయపోల్

రక్తదానం మహాదానం అన్ని దానాలలోకెల్లా రక్త దానం చాల గొప్పది. ప్రాణాలు కోల్పోయే స్థితి నుండి ఎంతోమంది ప్రాణాలను రక్షించవచ్చు. రక్తదానం చేయడంవల్ల కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చని ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. అక్టోబర్ ఒకటి జాతీయ రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని వారు మాట్లాడుతూ ఒకరికి ఒకరు రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని, ఎన్ని దానాలు చేసిన ప్రాణదానం కంటే అతి పెద్ద దానం ఏది కాదన్నారు. ఏ ప్రాంతంలోనైనా కులమత బేధాలు లేకుండా ఎవరికైనా సరే అత్యవసర సమయంలో రక్తం అవసరం అనే సమాచారం తెలిస్తే రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. చాలామంది రక్తదానం చేయడం వలన అనారోగ్యానికి గురవుతామని అపోహ పడతారని దీనివల్ల రక్తదానం చేయడానికి ముందుకు రాలేకపోతున్నారు. కానీ వాస్తవానికి రక్తం దానం చేయడం వలన ఎలాంటి అనారోగ్యానికి గురికామన్నారు. మన శరీరంలో ఉండే పాత రక్త కణాలు తొలగిపోయి కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని వాటి ద్వారా ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 2 అక్టోబర్ 2023 | www.navatelangana.com

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ కొండపాక

గ్రామాల్లో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు సోకకుండా ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి భారత్ కార్యక్రమంలో భాగంగా కుకునూరు పల్లిలో జరిగిన శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో పిఎస్ఆర్ సంస్థ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ డైరెక్టర్ కోలా సద్గుణ రవీందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్,రుషి తదితరులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో ఆదివారం శ్రమదానం చేశారు. రవీంద్ర నగర్, లకుడారం, దుద్దెడ, కుకునూరుపల్లి, కొండపాక తదితర గ్రామాల్లో స్వచ్ఛతహి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామాల్లో వీధులను శుభ్రం చేశారు. సర్పంచులు లింగారావు, కందూరి కనకవ్వ అయిలయ్య ఉప సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేదల బియ్యం పక్కదారి

- అక్రమాలకు అడ్డాగా ఎంఎల్ఎస్ పాయింట్లు
- జిల్లాలో రూ.5.41 కోట్ల విలువైన బియ్యం, గన్నీ సంచుల మాయం
- ముగ్గురు ఇన్‌చార్జీలపై వేటు





అవినీతి

అక్రమాలకు కాదేది అనర్హం అన్నట్లు వ్యవహరిస్తున్నారు కొందరు అధికారులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెలా లబ్ధిదారులకు అందజేస్తున్న రేషన్ బియ్యంలో ఇంటి దొంగలే చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రేషన్ దుకాణాలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు బియ్యాన్ని అందించాల్సిన పౌర సరఫరాల శాఖ పరిధిలోని గోదాములు అక్రమాలకు అడ్డాగా మారాయి. ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జీలు రైస్‌మిల్లర్లు, రేషన్ డీలర్లతో కుమ్మక్కై కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం, గన్నీ సంచులను కాజేసి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మెదక్ జిల్లాలో ఇటీవల పౌర సరఫరాల అధికారులు జరిపిన తనిఖీల్లో గోదాముల్లో జరిగిన అవినీతి అక్రమాలు బహిర్గతమయ్యాయి.

నవతెలంగాణ మెదక్

మెదక్ జిల్లాలో 21 మండలాలు, 469 గ్రామ పంచాయతీ ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 521 రేషన్ షాపులు ఉండగా మొత్తం 7 ఎంఎల్ఎస్ పాయింట్లు ఉన్నాయి. జిల్లాలోని మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట, చేగుంట, పెద్దశంకరంపేట, పాపన్నపేటలలోని మండల స్థాయి స్టాక్ పాయింట్లకు ప్రతినెలా 30 వేల టన్నుల పీడీఎస్, 2వేల టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. అక్కడి నుంచి పాఠశాలలు, వసతిగృహాలు, రేషన్ దుకాణాలకు బియ్యం చేరవేస్తారు. ప్రతినెలా రేషన్ లబ్ధిదారులకు ఉచిత బియ్యం పంపిణీ కోసం సీఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) కింద మిల్లర్లు ఇచ్చిన బియ్యాన్ని ఎఫ్‌సీఐ, పౌరసరఫరా శాఖ ప్రధాన గోదాముల్లో నిల్వ చేస్తారు. అక్కడి నుంచి మండల స్థాయి గోదాం (ఎంఎల్ఎస్) పాయింట్లకు చేర్చి, అక్కడి నుంచి రేషన్‌షాపులకు, వసతి గృహాలు, పాఠశాలలకు బియ్యం సరఫరా చేస్తారు. ఈ రెండు దశల్లో కాంట్రాక్టర్ల ద్వారానే బియ్యం రవాణా చేస్తుంటారు. ఎంఎల్ఎస్ పాయింట్లలో ప్రతీ నెలా బియ్యం నిల్వల పై ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. గోదాముల్లో అక్రమాలకు పాల్పడకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే ఉచిత బియ్యం కావడంతో క్షేత్రస్థాయిలో భారీగా అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. రేషన్ షాపులు, వసతి గృహాలు, పాఠశాలకు బియ్యం సరఫరా చేసే క్రమంలో తూకంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. ప్రతీ 50 కిలోల బస్తా నుంచి రెండు కిలోల వరకు బియ్యం నొక్కేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే హమాలీల చే లోడింగ్, అన్ లోడింగ్ చేసే క్రమంలో సంచులకు రంధ్రాలు పడి కొంత మేర బియ్యం గోదాముల్లో పడిపోతుంటాయి. ఇలా కింద పడిన బియ్యాన్ని ఒక చోటకు చేర్చి శుభ్రపరిచి ఇంఛార్జిలు మిల్లర్లు, డీలర్ల సహాయంతో పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎంఎల్ఎస్ పాయింట్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు రెండేళ్లుగా పనిచేయకున్నా పట్టించుకున్న పరిస్థితులు లేవంటే ఎంత పకడ్బందీగా బియ్యం అక్రమ దందాను కొనసాగిస్తున్నారనే విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి తనిఖీలు చేపడితే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు.

రూ.5.41 కోట్ల విలువైన బియ్యం మాయం

జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిపిన తనిఖీల్లో మూడు కేంద్రాల్లో రూ.5.41 కోట్ల విలువైన బియ్యం నిల్వలు మాయమైనట్లు డీఎస్ఓ బ్రహ్మ రావు, సివిల్ సప్లై డిఎం హరికృష్ణ వెల్లడించారు. కేంద్రాలకు సరఫరా అయిన బియ్యం, ప్రస్తుత నిల్వలకు భారీగా తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గోదాముల ఇన్చార్జీలే బియ్యం, గనీ సంచుల అవకతవకలకు పాల్పడినట్లు నిర్ధారించి మెదక్, రామాయంపేట, చేగుంట ఎంఎల్ఎస్ పాయింట్ల ఇంఛార్జిల పై వేటు వేశారు. మెదక్ ఎంఎల్ఎస్ పాయింట్ లో రూ.4.50 కోట్ల విలువైన 3,627 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, 22 క్వింటాళ్ల సన్న బియ్యం, 3.61 లక్షల కొత్త గన్నీ బ్యాగులు పక్కదారి పట్టినట్లు గుర్తించారు. అలాగే రామాయంపేట ఎంఎల్ఎస్ పాయింట్ లో రూ.56 లక్షల విలువైన 1,468 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, 14 క్వింటాళ్ల సన్న బియ్యం మాయమైనట్లు తేలింది. అలాగే చేగుంటలోని ఎంఎల్ఎస్ పాయింట్ లో రూ.35 లక్షల విలువైన 933 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టినట్లు గుర్తించారు.

బియ్యం, గన్నీ సంచుల పక్కదారి

జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాం. మెదక్, రామాయంపేట, చేగుంట ఎంఎల్ఎస్ పాయింట్లలో రూ. 5.41 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యం, సన్నబియ్యం, గన్నీ బ్యాగులు పక్కదారి పట్టినట్టు గుర్తించాము. అందుకు బాధ్యులైన ఇంచార్జీల పై చర్యలు తీసుకోవడం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రికవరీ చేస్తాం. గోదాముల్లో కెమెరాలు పని చేయకపోవడానికి గల కారణాలు తెలుసుకుంటున్నాం. సీసీ కెమెరాలను మరమత్తులు చేయాలని ఆదేశించాము.

– హరికృష్ణ, సివిల్ సప్లై డిఎం, మెదక్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెల్లారపు తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు, సమాన పనికి సమాన వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్ కి పది లక్షలు ఆయాకు ఐదు లక్షలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ సౌకర్యం, తదితర డిమాండ్లు పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఈ సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మానవహార కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు కళావతి, అరుణ, అంజమ్మ, రాజవ్వ, సరళ, కమలతదితరులు పాల్గొన్నారు.

4న ఎస్సీ ఉపకుల ఆత్మీయ సభ

నవ తెలంగాణ- గజ్వేల్

ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు భైరవెంకటేష్ ఆదేశాల మేరకు హైదరాబాద్ పట్టణంలో అక్టోబర్ 4న జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని ఆదివారం గజ్వేల్ పట్టణంలో మోచి సంఘములో ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లేమ్ ప్రభాకర్, ఉమ్మడి మెదక్ జిల్లా కోశాధికారి బైరి ప్రభాకర్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లం ప్రభాకర్, గజ్వేల్ పట్టణ మోచిసంఘం అధ్యక్షుడు బైరి రవి, వేణుగోపాల్, శ్రీనివాస్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

నవ తెలంగాణ కొండపాక

కుకునూరుపల్లి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, స్టేట్ కౌన్సిల్ డైరెక్టర్ కోలా సద్గుణ రవీందర్, పిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్, ఎంపీటీసీ సభ్యులు భూములు గౌడ్, మాజీ ఎంపీటీసీలు కనకయ్య, మహేందర్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు సుదర్శన చారి, కుకునూరు పల్లి గ్రామ అధ్యక్షుడు సిర్వోజు నర్సింహా చారి ,కొక్కొండ లక్ష్మణ్ చారి, గౌరవ అధ్యక్షులు నేరెళ్ళ నర్సింహా చారి , మాజీ అధ్యక్షులు యాలాల సత్యనారాయణ చారి, యాలాల ఆంజనేయులు చారి, చొప్పదండి ఆంజనేయులు, యాలాల మహేష్ చారి, చొప్పదండి భోజయ్య చారి, శ్రీశైలం చారి, మాణిక్య చారి, ఎర్రోజు రామదాసు చారి , నాయకుల కోల రవీందర్ తదితరులున్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రామంచ మల్లేశం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన రామంచ మల్లేశం ఎన్నికయ్యారు. అదివారం స్థానిక లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వద్ద నిర్వహించిన ఎన్నికల్లో రెండవ దఫా రామంచ మల్లేశం ఎన్నికయ్యారు.అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లేశంను ఆటో యూనియన్ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

చెవిలో పూలతో నిరసన

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఆశా వర్కర్ల తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతి రెడ్డి మాట్లాడారు. ఆదివారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్న సందర్భంగా చల్లారపు తిరుపతిరెడ్డి మాట్లాడారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నీరజ, వరలక్ష్మి, బాలమణి, విజయలక్ష్మి, లలిత, కవిత, సంతోష విజయపద్మ సంరక్ష యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి పోటీలు

నవ తెలంగాణ - సిద్దిపేట

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి (పూర్వ మెదక్ జిల్లా సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి) క్రీడాపోటీలు మరియు ఎంపికలు సిద్దిపేటలో నిర్వహించనున్నట్లు ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పన్యాల రామేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 4న స్థానికి డిగ్రీ కాలేజి మైదానములో అండర్ 14, 17 బాల, బాలికలకు జోనల్ స్థాయి ఖో-ఖో పోటీలు, ఎంపికలు జరగనని, వివరములకు 9494876376, 9704061543 సంప్రదించాలని, 4న స్థానిక క్రికెట్ మైదానంలో బాలుర అండర్ 17లో క్రికెట్ ఎంపికలు జరగునని, వివరాలకు 9494876 376, 9989862806 ను సంప్రదించాలని, 4న స్థానిక ఇండియన్ మెడికల అసొసిమేషన్ హాల్ (నియర్ వికాస్ స్కూల్) లో అండర్ 14, 17 బాల, బాలికలకు ఉదయం 10 గంటలకు ట్రైక్వాండో లో పోటీలు, ఎంపికలు జరగనని, 9441204501, 9618711446 ను సంప్రదించాలని కోరారు.

7వ రోజు ఆశాల సమ్మె

నవ తెలంగాణ - దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో ఆశాలు చేస్తున్న సమ్మె ఆదివారం 7వ రోజుకు చేరిన సందర్భంగా తెలంగాణ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం సీఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా గత 7 రోజులుగా ఆశాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్బంధాన్ని విరమించుకుని తమ న్యాయపరమైన సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి, శ్యామల, మంజుల, శారద, అనిత, బాబాయ్, చంద్రకళ, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులను గుర్తించి ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 4000 పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రమని పనిచేసే ప్రభుత్వాన్ని దివ్యాంగులు ఆశీర్వదించాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ శుభం గార్డెన్ లో నియోజకవర్గస్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బి వినోద్ కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం లో 11,800 మంది దివ్యాంగులకు ప్రతినెల పెన్షన్ 4,73,88,800 రూ. చెల్లింపు చేస్తున్నామన్నారు. దేశంలో దివ్యాంగులను గుర్తించి దివ్యాంగులకు అత్యధిక పెన్షన్ 4016 రూ. ఇస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. దేశంలో బిజెపి, కాంగ్రెస్, ఇతర పార్టీలు పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కూడా మన రాష్ట్రంలో ఇచ్చినట్లుగా పెన్షన్లు ఇవ్వటం లేదని ఎద్దేవా చేశారు .ఇది సీఎం కేసీఆర్ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నామని, దేశంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా వర్ధిల్లుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం సతీష్ కుమార్ తోనే సాధ్యమని మూడోసారి ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత సతీష్ కుమార్ సొంతమని దివ్యాంగులు అందరూ సతీష్ కుమార్ కు మద్దతుగా ఉండాలన్నారు. రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గొప్ప మానవతావాది, దివ్యాంగులకు అడగకుండానే 4016 రూపాయల పెన్షన్ ఇస్తూ దివ్యాంగులకు అండగా నిలిచాడని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా దివ్యాంగులను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఉమ్మడి రాష్ట్రంలో కూడా ప్రభుత్వాలు మనల్ని ఆదరించలేదన్నారు .సీఎం కేసీఆర్ దివ్యాంగులకు పెన్షన్ పెంచి మనం గౌరవంగా ఆత్మ గౌరవంతో బతికేట్లుగా చేశారన్నారు. దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించారు .అలాగే అవసరమైన వారికి వీల్ చైర్లు వాహనాలు కూడా అందిస్తున్నారని మరొకసారి రాష్ట్రంలో దివ్యాంగులు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ పిలవగానే పెద్ద ఎత్తున హాజరైన దివ్యాంగులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మూడవసారి హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను మీ చల్లని మనసుతో ఆశీర్వదించాలని దివ్యాంగులను కోరారు. శీలం రాజిరెడ్డి, మెడబోయిన వెంకటేష్, నవీన్ రెడ్డి, సరిత, ఆవుల పద్మ రాజు ,సంపత్, రాజశేఖర్ రెడ్డి, సమ్మయ్య, లింగయ్య, కనకయ్య, శ్రీనివాస్, బిక్షపతి, సత్తయ్య పాల్గొన్నారు.

చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉండాల్సిందే

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-అక్కన్నపేట



నిరంతరం ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులు చట్టసభల్లో లేకపోతే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అన్యాయం జరగనున్నదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ అధ్యక్షతన గౌరవెల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కార్మిక,కర్షక,పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండి పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టు పార్టీ లేనని అన్నారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గానికి శాశ్వత సాగునీటి పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, ధర్నాలు,రాస్తారోకోలు,పాదయాత్రలు నిర్వహించి గౌరవెల్లి ప్రాజెక్టులు కట్టించేందుకు ఎంతో కృషి చేశామని ఆ కృషి ఫలితంగా నేడు సాగునీటి జలాలు రైతులకు అందుతున్నాయని తెలిపారు. నేటి పాలకులు మాత్రం ప్రాజెక్టులు మేమే పూర్తి చేశామని గొప్పలు చెప్పుకుంటుంది తప్ప వారు చేసిన అభివృద్ధి ఏమీ లేదని వెంకటరెడ్డి ఆరోపించారు. మతోన్మాద ముసుగులో దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ఎంతో ప్రమాదకరమని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగిస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడల వనేశ్, మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, సహాయ కార్యదర్శులు బొజ్జపురి రాజు, మొండయ్య, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, చిట్టల కొమురయ్య, మాజీ ఉప సర్పంచ్ కొమ్ముల పర్శరాములు, సీనియర్ నాయకులు గాంభీరపు మధుసూదన్, మజ్జిక రాజయ్య, పర్శయ్య, బైరి శ్రీనివాస్, సంతోష్, శివ,మోగిళి తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహారదీక్షలో పత్రికా విలేకరులు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్ష లలో చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలి మిట్ట మండలాల పత్రికా విలేకరులు కూర్చున్నారు. దీక్షలు ఆదివారం 21రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఉడుముల భాస్కర్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లిగారి యాదగిరి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి బద్ది బడగ నర్సింహ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు తడక లింగం,అందె అశోక్, బొమ్మగొని అంజయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, అంబటి అంజయ్య గౌడ్,బోయిని మల్లేశం సంఘీభావం తెలిపారు.

దుబ్బాక గడ్డపై బీఎస్పీ జెండా ఎగరేస్తాం

నవతెలంగాణ రాయపోల్

దుబ్బాక నియోజకవర్గంలో ఇప్పటివరకు ఆధిపత్య మనువాద పార్టీలే అధికారంలోకి వచ్చాయని ఇకమీదట ఆ పార్టీలకు అవకాశం ఇవ్వకుండా బహుజన్ సమాజ్ పార్టీ జెండాను దుబ్బాక గడ్డమీద ఎగరవేస్తామని బీఎస్పీ దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షులు జింక సంజీవ్ అన్నారు. ఆదివారం దుబ్బాక నియోజకవర్గం లో వివిధ పార్టీల నుండి బీఎస్పీలో చేరుతున్న వారితో కలిసి రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ తరలి వెళ్లారు. దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి అనాజీపూర్ సంజీవ్, ఉపాధ్యక్షులు జీడిపల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్,కోశాధికారి ఎడ్ల శంకర్, మండల అధ్యక్షులు స్వామి,బివిఎఫ్ కన్వీనర్ శ్రీరాముల సుధాకర్, నాయకులు మ్యాదరి నర్సింలు, మాసాన్ పల్లి స్వామి,సుద్దాల రాజు,నల్క నర్సింలు,గడ్డం యాదగిరి, జీడిపల్లి రాజు, ఎర్రోళ్ల కృష్ణ, కాళ్ల స్వామి,నల్క నర్సింలు,ఉడుత స్వామి, నవీన్, వేణు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం హుస్నాబాద్‌లో చేపట్టిన ఆశ వర్కర్ల సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రజిత, వాణి, శోభారాణి, అనిత,అనసూర్య, స్వప్న, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎమ్మెల్యేలను ఇంటికి పంపిస్తేనే దుబ్బాక అభివృద్ధి

నవతెలంగాణ రాయపోల్

దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందకపోవడానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇద్దరు రాజకీయం గ్రహణంగా మారి నియోజకవర్గానికి నాశనం చేస్తున్నారని, వారిద్దరిని రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదిపత్య పోరుతో దుబ్బాక నియోజకవర్గంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు రాజకీయం గ్రహణంగా మారారు, నియోజకవర్గం దినదినం వెనుకబడిపోతుందని, అభివృద్ధి చేస్తారని ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే జరిగే కాస్త పనులకు కూడా నేనంటే నేనని ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారు తప్ప, అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. ఉప ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కు అవకాశం ఇచ్చారు.ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్త నాయకులు చింత వెంకట్, రాంప్రసాద్, కృష్ణ, ఎల్లం, లక్ష్మారెడ్డి, నాగార్జున, పుర్ర నర్సింలు, భాను ప్రసాద్, స్వామి, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊరి కోసం లడ్డూ కొనుగోలు

నవతెలంగాణ కొమురవెల్లి



వినాయక లడ్డును వేలం పాటలో కైవసం చేసుకుని మండలంలోని కిష్టంపేట గ్రామస్తులకు ఆదివారం బీఆర్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగు రాజేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం గణేష్ నగర్ లో వినాయక మండపం వద్ద 67 వేలకు లడ్డును వేలం పాటలో కైవసం చేసుకుని తన గ్రామస్తులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రతి ఇంటికి లడ్డు ప్రసాదాన్ని అందజేసినట్లు తెలిపారు. బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమనపల్లి కరుణాకర్, బొంగు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నేడు వీఎస్ఎస్ కన్వెన్షన్ ప్రారంభించనున్న మంత్రి

నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణం కరీంనగర్ రోడ్ లోని రంగనాయకుల గుట్ట పక్కన నిర్మించిన వైశ్య సంక్షేమ సమితి కన్వెన్షన్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు ప్రారంభిస్తారని వీఎస్ఎస్ ప్రతినిధులు కొమురవెల్లి అంజయ్య, మురంశెట్టి రాములు తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1999లో అప్పటి ఎమ్మెల్యే, సీఎం కేసీఆర్ అన్ని కుల సంఘాల భవనాలకు స్థలం కేటాయించారని, వైశ్య కులస్తుల కోసం రంగనాయకుల గుట్ట పక్కన స్థలం ఇచ్చారని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ రగోతం రెడ్డి సహకారంతో సుమారు ఏడు కోట్లు రూపాయలకు పైగా ఖర్చుతో బాంకెట్ హాల్, వి ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ నిర్మించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మణ్, అశోక్, గంప శ్రీనివాస్, రత్నాకర్, రామచంద్రరావు, శ్రీనివాస్, రాజేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకున్న వారే నిజమైన మిత్రులు

నవ తెలంగాణ దౌల్తాబాద్

మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామానికి చెందిన సంభగ బాలరాజు అనారోగ్య కారణాలవల్ల అతని కాలు తొలగించడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని అతనితో చదువుకున్న పూర్వ విద్యార్థులు మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని చందాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999వ 10 వ తరగతి బ్యాచ్ అందరూ కలిసి ఆదివారం రూ.24,500 రూపాయలు బాలరాజు కు ఇవ్వడం జరిగింది. అనంతరం సంబగ యాదగిరి మాట్లాడుతూ స్నేహమంటే ఆపదలో ఉన్న మిత్రుని బాధను పంచుకున్న వారే నిజమైన మిత్రులని స్నేహితులు లేని జీవితం శూన్యం అని చెప్పవచ్చు. ఎందుకంటే తల్లిదండ్రులకు, భార్యకు, బంధువులకు చెప్పుకోలేని ఎన్నో బాధలు మిత్రునికి తో మాత్రమే చెప్పుకుంటాడు అందుకే జీవితంలో స్నేహితుని పాత్ర చాలా అవసరం. సాటి మిత్రుని బాధను పంచుకోని ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నఈ కార్యక్రమంలో స్వామి గౌడ్, భాస్కర్, స్వామి,నాగరాజు, సూర్య ప్రకాష్, ప్రసాద్ గౌడ్, కుమార్, నవీన్ చారి, స్వామి, రాజేందర్ , బాల్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

చిన్నతిమ్మాపూర్‌లో శ్రమదానం

నవతెలంగాణ ములుగు

పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛత హే సేవ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు అని సర్పంచ్ హంస మహేష్ యాదవ్ అన్నారు,అందులో భాగంగానే మండలం లోని చిన్న తిమ్మాపూర్ గ్రామం లో గ్రామస్తులతో కలిసి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి పిచ్చి మొక్కలు రోడ్డు పక్కన ఉన్నటువంటి పిచ్చి మొక్కలు తొలగింపు, రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి ప్లాస్టిక్ కాగితాలు, రోడ్ల పక్కన ఉన్నటువంటి చెత్తను ఏరివేసి ఒక గంట శ్రమదానం నిర్వహించారు. వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు మహాత్మాగాంధీ జయంతి వేళ ఆయనకు స్వచ్ఛాంజలి సమర్పిద్దామని గతనెల మన్ కీ బాత్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు.. దేశవ్యాప్తంగా గంటపాటు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి ములుగు సర్పంచ్ బట్టు మాధవి అంజిరెడ్డి స్కూలు విద్యార్థిని విద్యార్థులతో శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు గ్రామం లో గ్రామస్తులతో కలిసి పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి పిచ్చి మొక్కలు రోడ్డు పక్కన ఉన్నటువంటి పిచ్చి మొక్కలు తొలగింపు మరియు రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి ప్లాస్టిక్ కాగితాలు, రోడ్ల పక్కన ఉన్నటువంటి చెత్తను ఏరివేసి ఒక గంట శ్రమదానం నిర్వహించారు.

21వ రోజు అంగన్వాడీల సమ్మె

నవ తెలంగాణ- దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి ఉద్యోగులు సమ్మె చేస్తున్న ఆదివారం తో 21వ రోజుకు చేరింది. అంగన్ వాడి యూనియన్ జిల్లా కోశాధికారి.జి.పద్మ మాట్లాడారు. అంగన్వాడీలు విజయ, పద్మలత, మంజుల, స్వరూప, బాబయ్, అనురాధ, బాబాయి, లక్ష్మి, రమ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో గణేష్ లడ్డూ వేలం

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని రామాలయం కమిటీ, ముదిరాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ లడ్డు వేలంపాట వేశారు, ముదిరాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ లడ్డూ, ఆపిల్ పండు ను గాదె చందు, 11 వేల 200, మెరుపు దండ పిట్టల నరేష్ 300, ఫన్నీ దండ పిట్టల అరవింద్ 500, శాలువా బోయిని రాజు 116, దోతి గాదె చందు 201, రెండు సెల్లాలు ఇట్టబోయిన రాజు 200, రూపాల దండ బూరుగు రమణ 1150 రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు, అదేవిధంగా రామాలయంలోని గణేశుని లడ్డును కంఠరెడ్డి మహేశ్వర్ రెడ్డి 8 వేల 116 రూపాయలతో వేలం పాటలో దక్కించుకున్నారు. ఆలయ అర్చకుడు పానుగంటి తిరుపతయ్య, రామాలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

రైతులు స్వయం సమృద్ధి సాధించాలి

నవతెలంగాణ-తొగుట

రైతులు తమకు కావాల్సిన వ్యవసాయ విత్తనాల ను తామే ఉత్పత్తి చేసుకోవడంతో పాటు స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందుకు సాగాలని ఏక లవ్య ఫౌండేషన్ సీఈఓ మధుకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో తొగుట రైతు ఉత్పత్తి దారుల సంస్థ మహాసభ సమావేశం చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి అధ్యక్షత నిర్వహించారు. ఈసందర్భంగా ఇటీవల పరమపదించిన రైతు శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినా థన్ చిత్రపటానికి పూలు వేసి..మౌనం పాటించి నివాళి అర్పించారు. మండల వ్యవసాయాధికారి మోహన్,సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేశం, కో అప్షన్ సభ్యులు ఎండీ. కలీమోద్దీన్, గ్రామ ఏఈఓ నవీన్ కుమార్, ఏకలవ్య ట్రస్టీ తిరుపతి, గాంధారి యాదవారెడ్డి, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు బండారు స్వామిగౌడ్,ఆత్మ, మార్కెట్ కమిటీ,సొసైటీ డైరెక్టర్లు సుతారి రాము లు,ఈదుగాళ్ల పర్శరాములు,బిక్కనూరి సంతోష్, యెన్నం మహిపాల్ రెడ్డి, నాయకులు ఎం.చంద్రా రెడ్డి,బిక్కనూరి శ్రీశైలం,నర్సెట్టి మల్లేశం,తో పాటు డైరెక్టర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.అనం తరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.

రేపు గౌడ జన హక్కుల పోరాట సమితి మహాసభ

నవ తెలంగాణ కొమురవెల్లి: గౌడ జన హక్కుల పోరాట సమితి మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షులు మెరుగు కృష్ణ గౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ మూడవ మహాసభను నిర్మల్ జిల్లాలో ఈనెల 3 వ తేదీన నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగాగౌడ కులస్తులు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, జిల్లా కార్యదర్శి కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిని నరసింహులు, జిల్లా కార్యదర్శి ముత్యం విజయ్ కుమార్ గౌడ్, మండల గౌడ సంఘం నాయకులు నరేష్ గౌడ్, పరశురాములు గౌడ్, ఐలేని గౌడ్ , బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యంలో అహర్నిశలు శ్రమిస్తున్న ఆశాలు



నవతెలంగాణ-తొగుట

వైద్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా ఆశాల కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని కోరారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశాలు చేస్తున్న సమ్మె 7వ రోజుకు చేరుకుంది.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవతో పాటు ప్రభుత్వంకు సహకరంగా ఉంటున్న మాకు ప్రభు త్వం వెంటనే వేతనాలు పెంచాలని హితవు పలి కారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ప్రవీణ, కవిత, కనకవ్వ, మజీద, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పిస్తా..



నవతెలంగాణ-కంగ్టి

ప్రజలు ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే.. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తానని బీజేపీ అధికార ప్రతినిధి సంగప్ప జనవాడె అన్నారు. మండలంలోని దెగుల్‌వాడి గ్రామ యువకులు ఆదివారం సంగప్ప సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైకమాండ్ ఆదేసిస్తే.. ఖేడ్ ప్రజలు ఆశీర్వదిస్తే.. ఈ ప్రాంతంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానన్నారు. ఇక్కడి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. ఈ ప్రాంత యువతకు ఉపాధి దొరికి వలసలు ఆగిపోతాయన్నారు. తాను ఈ ప్రాంతానికి చెందిన వాడినని.. తనకు ఈ ప్రాంతం గురించి పూర్తి అవగాహన ఉన్నదన్నారు. ఇక్కడి సమస్యలన్నీ తనకు తెలుసునని.. ప్రజలు ఆశీర్వదిస్తే వాటినన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపి నాయకులు సాయిరాం, సంతోష్ రెడ్డి, బాపురెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో డీసీసీబీ బ్యాంకు భవనానికి భూమి పూజ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్‌లో డీసీసీబీ బ్యాంక్ భవనానికి ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేసి.. భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒక కోటి యాభై లక్షలతో జిల్లా సహాకార కేంద్ర బ్యాంక్ భవనాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. రుణాలు, సహాకారం చేయడానికి అనుకూలంగా ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ అధ్యక్షుడు చిట్టి దేవేందర్ రెడ్డి, సీఈఓ శ్రీనివాస్, జిల్లా డైరెక్టర్లు వెంకట్రాములు, నరేందర్ రెడ్డి, అనంత రెడ్డి, చంద్రయ్య స్వామి, ఎఎంసి వైస్ చైర్మెన్ విజయ్, మునిసిపల్ చైర్మన్ రూబీన బేగం నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, రైతు బంధు అధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ సర్పంచ్



నవతెలంగాణ-కంది

మండలములోని బేగంపేట గ్రామ సర్పంచ్ రాజేందర్ నాయక్ కాంగ్రెస్‌ను వీడి దాదాపు 100 మంది తన అనుచరులతో టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు పార్టీ కండువా కప్పి చింతా ప్రభాకర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సదర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కొత్తగా గ్రామ పంచాయితీ నిర్మించుకోవడానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సమక్షంలో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, హరి నాయక్ , కిష్టయ్య, ప్రసాద్ మల్లేశం గౌడ్ ,ప్రకాష్ , ప్రభాకర్ కిషన్ ,శ్రీనివాస్, సాయి కిరణ్ గౌడ్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ యాదవ్‌కు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న టీఎస్ ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, బేవరీస్ మాజీ చైర్మన్, జహీరాబాద్ అబ్జర్వర్ దేవి ప్రసాద్‌లు వైద్యశాలకు వెళ్లి తట్టు నారాయణ యాదవ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మొహిద్దిన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు నామ రవి కిరణ్, బాబి, బాలు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి సోనూసూద్‌తో కలిసి ప్రవీణ్‌రెడ్డి పూజలు



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా నిలంగాలో ఎమ్మెల్యే శంభాజీ దిలీప్‌రావు పాటిల్ నీలంగెకార్ నివాసంలో ప్రతిష్టించిన వినాయకుడికి సినీ నటుడు, సామాజిక సంఘ సేవకుడు సోనుసూద్‌తో కలిసి బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కాగా నటుడు సోనుసూద్‌తో కలిసి మహారాష్ట్రలో గణనాథులను దర్శించుకోవడం సంతోషంగా ఉందని ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి, నియోజకవర్గ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలో ఈయేడు 5000 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాస్తున్నారన్నారు. వారంతా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలన్నదే తమ ప్రయత్నం అన్నారు. 10 వేలు విలువ చేసే మెటీరియల్‌ను తమ టీమ్ సభ్యులు ఇంటింటికి వచ్చి అందిస్తారని.. అలాగే డిజిటల్ పద్ధతిలో ఎలా క్లాస్ లు వినాలో నేర్పించి వెళ్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు రాథోడ్, మాధవి, రాందాస్, హనుమంతరావు పాటిల్, మక్బుద్, జాఫర్ ,నర్సింహారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు, పదో తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆంజనేయులుకు ఉత్తమ రైతు అవార్డు



నవతెలంగాణ-సంగారెడ్డి

లయన్స్ 320 డి పరిధిలోని 139 లయన్స్ క్లబ్‌ల నుంచి ఒక్కొక్క ఉత్తమ రైతులను ఎంపిక చేయగా.. లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ తరపున నాయికోటి ఆంజనేయులుకు ఉత్తమ రైతు అవార్డు దక్కింది. నిజామాబాద్ జిల్లాలోని వర్ని పట్టణంలో గల సీసీడీలో డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ పోలవరపు లక్ష్మి అధ్యక్షతన ప్రోగ్రాం చైర్మెన్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ (వ్యవసాయం) లయన్ పల్లెంపాటి శివనారాయణల పర్యవేక్షణలో ఆ ఉత్తమ రైతులకు సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబూరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతు ఆంజనేయులను ముఖ్య అతిథి బాబూరావ్, గవర్నర్‌ల చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో ప్రథమ, ద్వితీయ ఉపగవర్నర్‌లు పంపాటి నగేశ్, ఏ.అమర్నాథరావ్, పూర్వ జిల్లా గవర్నర్ జనార్దన్ రెడ్డి, జోన్ చైర్మెన్ గుమ్మడిదల వెంకన్న సంగారెడ్డి క్లబ్ కార్యదర్శి మల్లేశం కోశాధికారి యస్.రామప్ప తదితరులు పాల్గొన్నారు.


యువత స్వయం ఉపాధి ఎంచుకోవడం అభినందనీయం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

యువత స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకోవడం అభినందనీయమని జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన ఎండి ఇమ్రాన్ ఏర్పాటు చేసిన పాన్ షాప్‌ను ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. యువకులు స్వయం ఉపాధి అవకాశాలు దక్కించుకుంటూ అభివృద్ధి చెందడం అభినందనీయమని బాల్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు యాదయ్య గౌడ్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత విప్లవ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అక్టోబర్ 8న ఢిల్లీలో జరిగే అఖిల భారత విప్లవ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ పిలుపునిచ్చారు. టీపీటీఎఫ్ కార్యాల యంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి. నరసింహారెడ్డి అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాల్లో విద్యారంగ, న్యాయమైన ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న 16 విద్యార్థి సంఘాలు కలిసి.. మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ అక్టోబర్ 8న వేలాది మంది విద్యార్థులలతో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ ప్రదర్శన, అనంతరం సభ నిర్వహించ నున్నట్టు తెలిపారు. ఈ సభలో వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ప్రజాస్వామిక వాదులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అనంతరం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తారన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, జిల్లా నాయకులు నవీన, అర్చన, శ్రీకాంత్, మల్లేశ్వరి, శైలజ, శివ, డివిజన్ నాయకులు సమీ, సిద్దేశ్వర్, ఆనంద్, కుమార్, శ్రీనిధి, శ్రావణి ఆకాష్, ప్రవీణ, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ప్రతీ ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

స్వచ్ఛత ప్రతీ ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మెన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఒక గంట శ్రమదానంలో ఆమె పాల్గొన్నారు. సిబ్బందితో కలిసి అక్కడి పరిసరాల్లో ఒకగంట పాటు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మేనేజర్ నిర్మలా రెడ్డి, డాక్టర్ రాధిక, సూపర్ వైజర్లు,ఎం ఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆర్పీస్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా సేవ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బాలాజీనగర్‌లో స్వచ్ఛత శ్రమదాన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలోకాలనీల్లో చెత్తాచెదారాలను శుభ్రం చేశారు. కాగా ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకు నేలా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చే యాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజా రాణి అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 8వ వార్డు గణేష్ మండపం సమీపంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత హి సేవా శ్రమదానంలో కమిషనర్ శ్రీ.సంగారెడ్డి కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాధిక, పురపాలక సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్‌లు, అంగన్‌వాడీలు ఉన్నారు.

సంగారెడ్డి : ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు సంగారెడ్డిలోని ఎస్‌బీఐ బ్యాంకు పరిసర ప్రాంతంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో ఆదివారం ఒక గంట స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట నరసింహారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పుల్లంగారి సురేందర్ ,దోమల విజయకుమార్, ఏబీవీపీ శ్రీకాంత్, శివంగుళ నాగరాజ్, గురునాథ్ సూర్య నాయక్ ,మానసింగ్ , వెంకన్న చారి తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : మండలంలోని నందికంది ఉన్నత పాఠశాలలో ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ కుమార్ రోహిత్ ఒక గంట స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. పిచ్చి మొక్కలను తొలగించి పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. పాఠశాల విద్యా కార్యక్రమాలను గురించి తెలుసుకున్నారు. మన ఊరు-మనబడి, పీఎంశ్రీ కార్యక్రమాలు పాఠశాలలో అమలవుతుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఐఐఎం, ఐఐటి సంస్థల్లోని డిజిటల్ తరగతులను మారుమూల గ్రామీణ విద్యార్థులకు ప్రభుత్వం అందించడం సంతోషదాయకమన్నారు. ఉత్తమ బోధన చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య పాఠశాలలో బాలికలకు మరుగుదొడ్లు సరిపోవట్లేదని.. తెలుపగా వాటిని వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఆర్ఎంఓ సూర్యప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పూజా, మండల విద్యాధికారి డి.అంజయ్య ఎంపీఓ నారాయణ, సర్పంచ్ కుందెన రాజు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజు, ఎంపీటీసీ సునీత సుధాకర్, సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 16 వార్డులో గల స్థానిక మార్కండేయ స్కూల్ దగ్గర మరియు వార్డ్ నెంబర్ 6లోని కమ్యూనిటీ హాల్ దగ్గర స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 26 వార్డుల్లో రోడ్డు శుభ్రత, ముండ్ల పొదలు తొలగించడం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : స్వచ్ఛ్ హి సేవ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న మండల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ చుట్టు ప్రక్కల ఉన్న పరిసరాలలో, భెల్ చౌరస్తా బస్ స్టాప్, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన కార్యక్రమాల్లో కార్పొరేటర్ పుష్ప నాగేష్ పాల్గొని అధికారులతో కలిసి పరిసరా లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ సురేష్, శానిటేషన్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, శానిటేషన్ ఎస్ఎఫ్ఎలు, శానిటేషన్ సిబ్బందితో,రాంకీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : ఆందోల్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

అందోల్ మండల పరిధిలోని నాగులాపురం గ్రామంలో రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పోలీట్ బ్యూరో సభ్యులు బి. నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఆదివారం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో చెత్తాచెదారాన్ని శుభ్రపరచారు. మహాత్మా గాంధీ విగ్రహం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామంలో అక్కడక్కడ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, ముదిరాజు సంఘం నాయకులు ఆంజనేయులు, యూత్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.



















జిన్నారం : స్వచ్ఛ తా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా పరిశుభ్రత - స్వచ్ఛత- శ్రమదానం కార్యక్రమాలను పంచాయతీ ఉపసర్పంచ్ నీలం సంజీవ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ కాంత్ రెడ్డి నేతృత్వంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోడ్లు వీధులు శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. అందరం కలిసి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిది ద్దడం.. శ్రమదానం కూడా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు ఏర్పుల లింగం, కోఆప్షన్ నెంబర్ శ్రీనివాస్ గౌడ్, మ్యాదరి లత, నాయకులు తోట నర్సింగ్ రావు ,మంద రమేష్ నరేష్, రాము, బిక్షపతి, నీలం మోహన్, నిఖిల్‌గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ తారీక్ - ఏక్ గంట - ఏక్ సాత్" కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం అమీన్ పూర్ బైపాస్ రోడ్డులో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. అమీన్‌పూర్ బైపాస్ రోడ్ పరిస రాల్లో ప్రజలకు అవగాహన కల్పించేలా పరిశుభ్రత పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ కమి షనర్ ఏ.జ్యోతి రెడ్డి, ఆర్వో వెంకటరామయ్య ఏఈ ప్రవీణ్, డీఈ వెంకటరమణ,కౌన్సిలర్ కృష్ణ,కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేష్,చోటకూరి మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు
- రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం
- పలుచోట్ల రాస్తారోకోలు











నవతెలంగాణ-పటాన్‌చెరు

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు మండిపడ్డారు. అంగన్వాడీల సమ్మెలో భాగంగా ఆదివారం పట్టణంలోని శ్రామిక్ భవన్ నుంచి ర్యాలీగా వచ్చి జాతీయ రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. గత 21 రోజులుగా సమ్మె చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలు 5 లక్షలు చెల్లించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని.. లేని యెడల ఈనెల 10న చలో హైదరబాద్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాది కారి నర్సింహారెడ్డి, ఏసుమనీ, మంజుల,పద్మ, వితలమ్మ,శోబా, అనిత, శమదేవి, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

సంగారెడ్డి : తమను వెంటనే పర్మినెంట్ చేయాలని.. అలాగే అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక న్యూ బస్టాండ్ వద్ద అంగన్వాడీ ఉద్యోగులు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. అలాగే అంగన్వాడి ఉద్యోగులపై వేధింపులకు గురి చేస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత 21 వ రోజులుగా చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఇప్ప టికైనా వెంటనే స్పందించి.. అంగ న్వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని యెడల ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి తీరుతామన్నారు. ఈ కార్యక్రమం అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, యూనియన్ నాయకులు లక్ష్మి, అనిత, సుజాత, రుక్మిణి, విజయ, భూలక్ష్మి సంతోష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలోని బుదేరా వద్ద 65 నెంబర్ జాతీయ రహదారిపై అంగన్వాడీ వర్కర్లు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రమేష్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కార్యకర్తలు 21 రోజు నుండి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ప్రభుత్వం వెంటనే వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల సంఘం నాయకులు లక్ష్మీ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : 21వ రోజు సమ్మెలో భాగంగా కేసీఆర్ చిత్రపటానికి తొట్టెలు కట్టి, బారసాల చేస్తూ అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూని యన్ నాయకులు భ్రమరాంబ, అరుణ, శశికళ, భ్రమరాంబ, శాంతమ్మ, సునంద, ప్రమీల, అనసూజా తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ రూరల్ : స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట 21వ రోజు సమ్మెలో అంగన్వాడీలు పాల్గొని మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. తమకు కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యద ర్శులు నాగేశ్వరి, వీణకుమారి, శాంతాబాయి పూలమ్మ విద్యవతి స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి, పుణ్యవతి, శ్యామల, పద్మ, అనిత, బాలమణి, స్వరూప, లక్ష్మి నాగమణి పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు ఎమ్మెల్యే జగ్గారెడ్డి మద్దతు



నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలో జరుగుతున్న అంగన్వాడీ టీచర్ల సమ్మెతో పాటు ఆశా వర్కర్ల సమ్మెకు సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆదివారం సంపూర్ణ మద్దతు తెలిపారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అంగన్వాడీ టీచర్ల, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈనెల 5న ఢిల్లీ రాహుల్ గాంధీ వద్దకు వెళ్లి అంగన్వాడీ ఆశా వర్కర్ల సమ్మె విషయం చెప్తానన్నారు. తిరిగి వచ్చిన తర్వాత సంగారెడ్డి నియోజకవర్గంలో ఓ భారీ సభ ఏర్పాటు చేస్తానన్నారు. అంగన్వాడీ టీచర్ల భోజన ఖర్చు కోసం ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఆశా వర్కర్లకు రూ.50 వేలు భోజన ఖర్చులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంది మాజీ ఎంపీపీ ఆంజనేయులు వైప్రభు, కొండాపురం ఎంపిటిసి నరసింహారెడ్డి, మునిదేవునిపల్లి సర్పంచ్ మల్లారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ నర్సింలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మారేపల్లి సర్పంచ్ వెంకటేశం గౌడ్, మండల సేవాదళ్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొండాపూర్ సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, అనంత రాములు, నాయకులు నగేష్, రాజు, ఆంజనేయులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- జీవీఆర్ సంస్థ సౌజన్యంతో రూ.2.76కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో వివిధ కాలనీలలో రూ.5 కోట్ల 79 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 10 ఏండ్ల కాలంలో ప్రతీ గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, నర్సరీలు, సామాజిక ప్లాంటేషన్ లాంటి ఎన్నో కార్యక్రమాలతో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. చిట్కుల్ గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో ప్రభుత్వం అందించే నిధుల తోపాటు జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో నిధు లు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు.ఆయా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ప్రతి కాలనీలో అంతర్గత సిసి రోడ్లతో పాటు, కుల మతాలకు అతీతంగా అన్ని మతాల ప్రార్థన స్థలాల నిర్మాణాలకు కృషి చేస్తు న్నట్లు చెప్పారు. పజా సంక్షేమం, సమగ్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో ముత్తంగి, చిట్కుల్ గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా ఏక్ తారీక్ - ఏక్ గంట - ఏక్ సాత్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహదారులను పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీలు మంజుల శ్రీశైలం, మాధవి నరేందర్ రెడ్డి, ముత్తంగి సర్పంచ్ ఉపేందర్, చిట్కుల్ గ్రామ ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మెరాజ్ ఖాన్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు ఆంజనేయులు దుర్గయ్య, భుజంగం, గౌరీ, కాలనీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి

- పట్టాలిచ్చిన వారికి పొజిషన్ చూపించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ఉన్న అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరులో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ.. గత ప్రభు త్వం ఆత్మకూరు గ్రామంలోని 170 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చిందన్నారు. 15 ఏండ్లు అవుతు న్నా వారికి నేటికీ పొజిషన్ చూపించట్లేదన్నా రు. దీంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడు తు న్నారు. తక్షణమే పొజిషన్ చూపాలన్నారు. ఇండ్ల స్థలాల్లేని పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇవ్వాలన్నారు. ఇప్పటికే పలుమా ర్లు కలెక్టర్, తహసీల్దార్‌కు దరఖాస్తులు ఇచ్చా మని.. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయి ందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందిం చకు ంటే.. ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో, సువర్ణ, సుజాత, నసీమా, శివాజీనాయక్, సాబీర్, పాషా, విక్రం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 1985-86 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. దీంతో పాఠశాల ఆవరణం సందడితో నిండింది. సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు.. నాటి తమ అధ్యాపకులు నాగమణి, కృష్టారెడ్డి, శంకర్ జోషి, చిన్న నాగమణిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ.. నేడు తమకు 70 నుండి 80 ఏండ్లు నిండాయని.. అలాంటిది తమను ఈ సమ్మేళనానికి ఆహ్వానించడం గర్వించదగ్గ విషయమన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రమదానం

నవతెలంగాణ- కొల్చారం



మండల కేంద్రం కొల్చారం ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రమదానం వైద్య సిబ్బంది ఆదివారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో పరిసరాల పరిశుభ్రతను పాటించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడంతోపాటు ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యత ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందిస్తోందన్నారు. అదేవిధంగా తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కెసిఆర్ ప్రజారోగ్యంపై దృష్టి సారించి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన శ్రమదానం

నవ తెలంగాణ-నర్సాపూర్



స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ, చిన్న చింతకుంట, పెద్ద చింతకుంట, రెడ్డిపల్లి, గొల్లపల్లి, తుజాల్పూర్ తదితర గ్రామాల్లో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో ప్రజలు రోడ్లు, మురికి కాలువలు శుభ్రపరుస్తూ శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు కరుణాకర్, సురేష్ గౌడ్, శివకుమార్, ఆవంచ కార్యదర్శి మల్లేశం తదితరులు ఉన్నారు. అదేవిధంగా నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది చెత్తాచెదారం శుభ్రం చేసి శ్రమదానం చేశారు.

ఆగని అవినీతి

- ప్రభుత్వ శాఖల్లో చేయి తడపనిదే కదలని ఫైళ్లు
- బాధితుల పిర్యాదుతో ఏసీబీ దాడులు
- ఏటా వెలుగుచూస్తున్న లంచావతారుల లీలలు
- అదనపు కలెక్టర్ నుంచి అసిస్టెంట్ వరకూ అదే తంతు
- కటకటాలపాలవుతున్నా మారని తీరు

ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారినా అవినీతి మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల చేయి తడపనిదే సామాన్యుల ఫైళ్లు ముందుకు కదిలే పరిస్థితి లేదు. ఈ శాఖ.. ఆ శాఖ అని సంబంధం లేకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల పరం పర కొనసాగుతూనే ఉంది. అసిస్టెంట్ నుంచి అదనపు కలెక్టర్ స్థాయి వరకు మామూళ్లకు అలవాటుపడటం షరామామూలైంది. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి విసిగి వేసారిన బాధితులు లంచాలు సమర్పించుకోలేక న్యాయం కోసం ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తున్నారు. ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో మాటు వేసి దాడులు నిర్వహిస్తుండటంతో అవినీతి అధికారుల లంచాల బాగోతాలు బయటకు వస్తున్నాయి. ఏసీబి అధికారులకు చిక్కి కటకటాల పాలవుతున్నా ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. మెదక్ జిల్లాలో ఏటా వెలుగుచూస్తున్న లంచావతారుల లీలలపై ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-మెదక్

వైద్యారోగ్య శాఖకు అవినీతి జబ్బు

వైద్యారోగ్య శాఖకు అవినీతి జబ్బు అంటుకుంది. మెదక్ డీఎంహెచ్ఓ కార్యాలయంలో తలా పాపం తిలా పిడికెడు అన్న చందంగా లంచాల తంతు కొనసాగుతుంది. కాంట్రాక్టు పనులు, ఉద్యోగాల నియామకాలు, వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో కొనసాగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, క్లీనిక్ ల అనుమతుల రెన్యువల్స్, ఉద్యోగుల డిప్యూటేషన్లు ఇలా ప్రతీ విషయంలోనూ ఆ శాఖ అధికారులకు ముడుపులు చెల్లించాల్సిందే అని పలువురు ఆరోపిస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్ మొదలుకొని జిల్లా అధికారి వరకు మామూళ్లు అందనిదే ఏ ఒక్క ఫైలు ముందుకు కదిలే పరిస్థితి లేదనే విమర్శలున్నాయి. రూ. 15 వేల నుంచి రూ. 2 లక్షల వరకు పనిని బట్టి వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన పలు వాస్తవ ఘటనలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

నర్సాపూర్‌కు చెందిన సతీష్ ఫిజియోథెరపీ క్లినిక్ ఏర్పాటుకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా, చేయి తడిపితేనే పని జరుగుతుందని అధికారులు తేల్చి చెప్పారు. దీంతో విసుగు చెందిన సతీష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సెప్టెంబర్ 21వ తేదీన సాయంత్రం మెదక్ బస్ డిపో వద్ద ఆ శాఖకు సంబంధించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో) ఫహీంపాషా రూ. 15వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 24 గంటల పాటు విచారణ జరిపి అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. అయితే విధి నిర్వహణలో మృదుస్వభావి, ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్న ఫయింపాషా డీఎంహెచ్ఓ చందూనాయక్‌కు పర్సనల్ అసిస్టెంట్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరి ప్రోద్బలంతో లంచం డిమాండ్ చేశారు, ప్రధాన సూత్రధారులు ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేసిన ఏసిబి అధికారులు కార్యాలయంలోని కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.



అదేవిధంగా మెదక్ జిల్లా శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రైమరీ హెడ్‌నర్స్‌గా పనిచేస్తున్న లలిత గుండెపోటుతో మృతి చెందగా, ప్రభుత్వం నుంచి అందాల్సిన బెనిఫిట్స్ కోసం ఆమె కుమారుడు పూర్ణచందర్ అర్జీ పెట్టుకున్నాడు. మెదక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ షౌకత్ అలీ రూ.30 వేలు లంచం ఇస్తేనే పని జరుగుతుందని చెప్పడంతో, రూ.15 వేలకు ఒప్పందం కుదుర్చుకున్న బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. 2019 జూలై 23న రూ. 15 వేలు లంచం తీసుకొని బ్యాంకుకు వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ షౌకత్ అలీని ఏసీబీ అధికారులు పట్టుకొని కేసు నమోదు చేశారు.

రెవెన్యూ శాఖలో అవినీతి తిమింగలాలు

2020 అక్టోబర్ 8న నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి గ్రామంలో 112 ఎకరాల భూమికి ఎన్‌వోసీ జారీ చేసేందుకు అప్పటి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రూ. 1 కోటి 10 లక్షలు లంచం డిమాండ్ చేసి ఏసీబి అధికారులకు చిక్కిన సంఘటన రాష్ట్రంలో సంచలనమైంది. ఇదే కేసులో నర్సాపూర్ ఆర్డీఓ అరుణారెడ్డి, చిల్పిచెడ్ తహశీల్దార్ సత్తార్‌లపై ఏసీబి అధికారులు కేసు నమోదు చేశారు.

అదేవిధంగా 2022 ఆగస్టు 18న భూ వివాదాన్ని పరిష్కరించేందుకు రూ. 2.70 లక్షలు లంచం తీసుకుంటూ చేగుంట డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. హైదరాబాద్‌కు చెందిన రఘునాథ్‌రెడ్డి మండల పరిధిలోని రాంపూర్ శివారులోని సర్వే నెంబర్ 120, 121, 122 లలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేశాడు. ఇందులో 122 సర్వే నంబర్‌లోని ఒక ఎకరా 33 గుంటల భూ సమస్య పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాయంలో సంప్రదిస్తే చేగుంట డిప్యూటీ తహశీల్దార్ రూ. 5 లక్షలు లంచంగా డిమాండ్ చేయగా, రూ. 4.50 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ. 2. 70 లక్షలు అనిల్ అనే మధ్యవర్తికి ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మధ్యవర్తిగా వ్యవహరించి అనిల్‌తో పాటు డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

2023 ఫిబ్రవరి నెలలో భూమి రిజిస్ట్రేషన్ కోసం

కొడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రైతు నీరుడి పోచయ్య స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా, ధరణి ఆపరేటర్ వేణు రూ.20 వేల



(ఫైల్)

లంచం డిమాండ్ చేశారు. బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. అదేవిధంగా 2023 ఫిబ్రవరి 6న కొత్త పాస్ బుక్‌లో భూమి నమోదు చేసేందుకు చిన్నశంకరంపేట ఆర్ఐ శ్రీహరి, వీఆర్ఏ సురేష్ బాబు రూ. 2 లక్షలు డిమాండ్ చేశారు. బాధిత రైతు శ్రీనివాస్ ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో ఆర్ఐ, వీఆర్ఏ పై చర్యలు తీసుకున్నారు.

ఏసిబికి చిక్కిన ల్యాండ్ సర్వే ఏడీ

నర్సాపూర్ మండలం మాదాపూర్‌కు చెందిన రైతు మల్లేశంకు ఐదెకరాల వ్యవసాయ భూమి ఉండగా, మరో రైతుతో సరిహద్దు వివాదం నెలకొంది. దీంతో డిజిటల్ సర్వే చేయాలని ఏడి గంగయ్యను కోరగా రూ. 80 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పక్కా ప్రణాళికతో 2022 నవంబర్ 11వ తేదీ రాత్రి మెదక్ కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో రైతు నుంచి రూ. 30 వేలు లంచం తీసుకుంటున్న సర్వే లాండ్ రికార్డ్స్ ఏడి గంగయ్యను రెడ్ హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులు పట్టుకున్నారు.

ఏసిబికి చిక్కిన కోర్టు సూపరింటెండెంట్:

2016 ఫిబ్రవరి 10న భూ వివాదంలో లంచం తీసుకుంటూ మెదక్ కోర్టులో ఓ ఉద్యోగి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. మెదక్ పట్టణం మూడో అదనపు కోర్టులో 2009 నుంచి లాల్‌సింగ్ అనే వ్యక్తికి చెందిన సివిల్ కేసు నడుస్తోంది. ఈ కేసు విషయంలో సమన్లు జారీ చేయటానికి సూపరింటెండెంట్ రమణారెడ్డి రూ. 5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

లెక్చరర్ నుంచి లంచం తీసుకుంటూ పట్టుబడిన ప్రిన్సిపాల్

2016 ఆగస్టు 7న కాంట్రాక్ట్ లెక్చరర్ వద్ద నుంచి రూ. 4 వేలు లంచం తీసుకుంటూ ఓ ప్రిన్సిపాల్ ఏసీబీకి చిక్కాడు. మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నాడు. కాగా ప్రతి నెల వేతనం మెదక్ జూనియర్ కళాశాల నుంచే పొందాల్సి ఉంటుంది. రూ.38,268 నెల వేతనం ఇచ్చేందుకు రూ.4 వేలు లంచం ఇస్తేనే ఫైల్ పై సంతకం చేస్తానని ప్రిన్సిపాల్ రాఘవేంద్రస్వామి చెప్పడంతో చేసేదిలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శ్రీనివాస్ వద్ద నుంచి రూ.4 వేలు లంచం తీసుకొని ఫైల్‌పై సంతకం చేసిన ప్రిన్సిపాల్ రాఘవేంద్రస్వామిని అప్పటికే మాటువేసిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేశారు.

భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రాఘవేందర్

నవతెలంగాణ-నార్సింగి



పట్టణ కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఆవరణలో భజరంగ్ యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయ కున్ని ఏర్పాటు చేసి నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కూచంగారి రాఘవేందర్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి చిందం సబిత రవీందర్ అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అన్నదానం మహా దానమన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఆయనకు సదా తోడుండాలని కోరుతున్నానన్నారు. అనంతరం రాఘవేందర్ మాట్లాడుతూ ప్రతి ఏడు జరుగుతున్న ఈ ఆనవాయితీ ఈ ఏడు తన చేతుల మీదగా జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానని, అందుకు తాను సంతోషిస్తున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, భజరంగ్ యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవకమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నిజాంపేట



మండలకేంద్రంలో శనివారం స్థానిక హనుమాన్ దేవాలయంలో శ్రీ దుర్గామాత 19 వ వార్షికోత్సవం సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షుడిగా పప్పుల సిద్ధరాంరెడ్డి , ఉపాధ్యక్షుడిగా జీడి. చంద్రకాంత్ గౌడ్, కోశాధికారిగా బట్ట మహేష్, ప్రధానకార్యదర్శి నాయిని లక్ష్మణ్, ముఖ్య సలహాదారులు కిష్టారెడ్డి, గెరిగంటి లక్ష్మీ నర్సింలు, చల్మేటి నాగరాజు, పన్యాల వెంకట్ రెడ్డి, నాయిని వెంకటేశం, ధాత్రిక సదా శివలింగం, లచ్చ పేట రామలు గౌడ్, జీడి మల్లేశం గౌడ్ జిపి స్వామి, తమ్మలి రమేష్, బజాజ్ తిరుమల గౌడ్, నాయిని వెంకటేశంలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామంలో శ్రమదానం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆదివారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సర్పంచి లద్ద ప్రీతి ఆధ్వర్యంలో శ్రమదానం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామస్తులు తమ తమ ఇండ్ల ముందరకాని వెనుక గాని చెత్తాచెదారము మురుగు నీరు ఉండకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, ఎంపిటిసి సురేష్, గ్రామ కార్యదర్శి అరిఫ్ హుస్సేన్, వార్డ్ మెంబర్ ఇమాంసాబ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఆర్యవైశ్య నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నిజాంపేట



చెర్విరాల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిజాంపేట పట్టణ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చీకోటి వెంకటేశం, ఉపాధ్యక్షులుగా చేరివిరాల కృష్ణమూర్తి , కోశాధికారిగా చెర్విరాల వెంకటేశం, కార్యదర్శిగా చేర్విరాల సురేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమను ఎన్నుకున్నందుకు ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. సంఘం అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము సభ్యులు చెరువిరాల పెంటయ్య, వీరమల్లు అంజయ్య, చెరువిరాల కృష్ణమూర్తి, చికోటి చంద్రమౌళి, గందె లింగమూర్తి,, వీరమల్లు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ రైతులను సన్మానించిన స్నేహబంధం లయన్స్ క్లబ్

నవతెలంగాణ-నిజాంపేట



నిజామాబాద్ జిల్లా వర్ని పట్టణ కేంద్రంలో ఉత్తమ రైతులను శాలువా కప్పి సన్మానించడం జరిగిందని రామాయంపేట లయన్స్ క్లబ్ స్నేహబంధం అధ్యక్షులు తమ్మలి రమేష్ తెలిపారు. లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఆదిలాబాద్,, నిజామాబాద్, హైదరాబాద్, మెదక్ ,రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల నుంచి 128 ఉత్తమ రైతులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. రామయంపేట లయన్స్ క్లబ్ స్నేహ బంద్ ఆధ్వర్యంలో ఉత్తమ రైతులుగా ఎన్నికైన నిజాంపేట మండల కేంద్రానికి చెందిన శెనగపల్లి రాజ్యం, రామాయంపేటకు చెందిన గమంతి వెంకటేశంను సన్మానించారు. గత పది సంవత్సరాలుగా ఆర్గానిక్ పద్ధతిలో పంటలు సాగు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలిచిన వీరిని సన్మానించామని తెలిపారు. ఇదే మాదిరిగా తెలంగాణలో ప్రతి ఒక్క రైతు సేంద్రియ ఎరువులను వాడాలని రసాయన ఎరువులు వాడకూడదన్నారు. సేంద్రియ ఎరువులు వాడినట్లయితే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట లయన్స్ క్లబ్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి బాబురావు, జిల్లా గవర్నర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

80 సం. పైబడిన ఓటర్లకు సన్మానం

నవతెలంగాణ-నార్సింగి



భారత ఎన్నికల సంఘం ఉత్తర్వులను అనుసరించి రాజస్వ మండల అధికారి జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నార్సింగి మండల కేంద్రంలో గల పోలింగ్ బూత్‌లలో 80 సం ల వయస్సు పైబడిన ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ షేక్ కరీం హాజరయ్యారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఫార్మ్ 12డీ ప్రకారం 80 సం ల వయస్సు పైబడిన ఓటరులకు, వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును ఇంటి వద్ద నుండే ఓటు వేసుకునే సౌకర్యం కలిపిస్తున్నదని తెలిపారు. ఈ అవకాశాన్ని వృద్ధులు, దివ్యాంగులు సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ నవీన్ కుమార్, కార్యాలయ సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నార్సింగి



మండలానికి చెందిన ఇప్పకింది చంద్రం ఇటీవల మృతి చెందాడు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం మండల పరిధిలోని భీమ్రావు పల్లి గ్రామంలో ఆదివారం గర్జల కుమార్ ఆధ్వర్యంలో మృతుడు చంద్రం కుటుంబానికి ఆర్థిక సాయం అందించినట్లు పిఎసిఎస్ డైరెక్టర్ గర్జల కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్ట రాములు, మంగ నరేష్, బోయిని మల్లేష్, ఇప్పకింది అరుణ్ కుమార్, కొంగల రాజేష్, బోయిని ప్రదీప్, గర్జల బాలరాజ్, కాపు ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నిజాంపేట



నార్లపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన మన్నే ఇంద్రం కుటుంబానికి నిజాం పేట్ జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ రూ. 5 వేల నగదుతో పాటు బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్లపూర్ ఉపసర్పంచ్ నీలం సంజీవులు, నీలం తిరుపతి, కుమ్మరి నాగభూషణం, బోయిని స్వామి, మన్నే శ్రీకాంత్, గోపరి స్వామి, మన్నే శ్రీనివాస్, నీతిన్, ఆంజనేయలు, వెంకటేష్ యాదగిరి, తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం

- సీఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మల్లేశం
- కండ్లకు గంతలు కట్టుకొని ఆశా వర్కర్ల నిరసన

నవతెలంగాణ - మెదక్



ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సీఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మల్లేశం హెచ్చరించారు. ఆదివారం మెదక్ పట్టణంలోని తపాల కార్యాలయం వద్ద కొనసాగిన సమ్మెలో ఆశా వర్కర్లు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె ఉద్దేశించి సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం మాట్లాడుతూ... ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత ఏడు రోజులుగా ఆశ వర్కర్లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోగా, అధికారులే సమ్మె విచ్చిన్నం చేయడానికి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా పర్యటనలో మంత్రులను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. చలో కలెక్టర్ ముట్టడి, చలో హైదరాబాద్ లాంటి కార్యక్రమాలు తీసుకొని సమ్మె పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకురాలు స్వప్న, మంజుల, పద్మ, రాణి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

గ్రామాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్





దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను తూప్రాన్ మనోహరాబాద్ మండలంలోని గ్రామాలలో నాయకులు సర్పంచులు చేపట్టారు. మండలంలోని కోనపల్లి పీటీలో సర్పంచ్ ప్రభావతి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పాల్గొని స్వచ్ఛతాహి సేవలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహించారు. వీధులలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ శుభ్రం చేశారు. అలాగే దండుపల్లి గ్రామంలో నాయకులు పంజా బిక్షపతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక డంప్ యార్డ్‌లో ఐటిసి సంస్థతో కలిసి స్వచ్ఛభారత్ నిర్వహించి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని దాంతో పరిశుభ్రతలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పంజా బిక్షపతి సూచించారు. ప్రజల సహకారం లేనిదే ఏ కార్యక్రమం కూడా పరిపూర్ణం కాదని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండి స్వచ్ఛతను పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాలలో కోనాయిపల్లి పిటి కార్యదర్శి నవీన్, దండుపల్లి కార్యదర్శి మమత, ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ

నవతెలంగాణ-నార్సింగి



మండల మహిళా సమాఖ్య భవన 2వ అంతస్తు నిర్మాణం కొరకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మండల హెడ్ క్వార్టర్ అయిన నార్సింగి పట్టణంలో 180 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, వాటికి సంబంధించి 2 వేల మంది మహిళలు ప్రతి నెల సమావేశం నిర్వహిస్తారని, భవనం సరిపోవడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. భవనం కొరకు వేరే స్థలం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని, దాదాపు రెండు వేల గజాల స్థలం తొందరలోనే సమకూర్చుతానని, తాత్కాలికంగా సమస్య పరిష్కారం కొరకు ప్రస్తుతమున్న భవనానికి రెండవ అంతస్తు నిర్మాణం కోసం ఏడు లక్షలు మంజూరు చేస్తున్నానని, ఇంకా అవసరమైన నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాయమాటలు చెప్తూ, చాలా మంది నాయకులు ఓట్లు అడగటానికి వస్తారని, అది చేస్తాం, ఇది పంచుతామని మభ్యపెట్టాలని చూస్తారని ప్రజలు వారిని గుర్తించాలన్నారు. ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. మహిళల అభివృధి కొరకు కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు మహిళలు ఎంపీ ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ కరీం, జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ నర్సమ్మ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, ఎంపీటీసీ సత్యనారాయణ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, సొసైటీ డైరెక్టర్ శంకర్ గౌడ్, రైతు సమితి అధ్యక్షుడు లింగా రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు శ్రీపతి రావు, అంచానూరి రాజేష్, ఐకేపీ ఏపీఎం అశోక్, సీసీ లు శంకర్, సుల్తానా, ఆపరేటర్ రమేష్, వీఓఏ లు, మహిళా సంఘాల సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నార్సింగి పట్టణ కేంద్రంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో భజరంగ్ యూత్ ద్వారా ఏర్పాటు చేసిన వినాయకునికి యూత్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం నార్సింగిలోని రెడ్డి సంఘం భవనంలో రెడ్డి సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ వరం

బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు శ్రీరామ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని పార్టీ యువజన నాయకుడు మంచి శ్రీరామ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని తుపాకులపల్లి గ్రామానికి చెందిన శీలం వినోద్‌కు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఆంజనేయులు, బి రమేష్, గాంతి అశోక్, నిమ్మల శ్రీశైలం, శ్రీరామ్, కాశ రాములు, బి రజినీకాంత్, రావుల నరేష్,రావుల యాదయ్య, ముత్తయ్య, ఏశం బిక్షపతి, నాగరాజు,రమేష్, నాగరాజు, నాగభూషణం, శ్రీకాంత్, శివయ్య, తుపాకుల సత్తయ్య పాల్గొన్నారు

వయోవృద్ధులను గౌరవించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవ తెలంగాణ-నర్సాపూర్



ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను గౌరవించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్‌లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు సన్మానోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా శాలువాలు, పూలమాలలతో వయోవృద్ధులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ వృద్ధాప్యంలో వయోవృద్ధులకు చేయూతనందిస్తూ ఆనందంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత కుటుంబసభ్యులపై ఉంటుందని తెలిపారు. ఈ విషయంలో వయోవృద్ధులను ఏమైనా ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకోవడానికి కూడా అవకాశం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులను గౌరవించి వారిని ఆనందంగా ఉంచాలని ఆకాంక్షించారు. నర్సాపూర్‌లోని విజన్ ఓల్డేజ్ హోమ్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విజన్ ఎన్‌జీవో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమని, వయోవృద్ధులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని కలెక్టర్ తెలిపారు. సీనియర్ సిటిజన్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. అనంతరం నర్సాపూర్‌లో ఈనెల 5న ప్రారంభించనున్న సఖి సెంటర్‌ను కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు, సిడిపిఓ హేమా భార్గవి, తహశీల్దార్ కమలాద్రి, విజన్ ఎన్‌జీవో బాధ్యురాలు అపర్ణ, వయోవృద్ధులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో అగ్రగామి తెలంగాణ

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తూ సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మెదక్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 300 మంది లబ్ధిదారులకు మూడవ విడత బిసి బంధు చెక్కులను కలెక్టర్ రాజర్షి షాతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డుపడ్డ తెలంగాణను వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు తీసుకెళుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. బీసీ బందు పథకాన్ని సద్వినియోగం చేసుకొని కులవృత్తుల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మెదక్ నియోజకవర్గంలో మూడవ విడత బీసీ బందు పంపిణీ జరగడం సంతోషంగా ఉందన్నారు. ఆదివారం అయినప్పటికీ అధికారులు అంతా సహకరించి బిసి బంధు చెక్కులు పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా ఏర్పాటు చేసినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. నిరుపేద వర్గాలకు చెందిన కుల వృత్తులకు చెందిన ప్రజల సంక్షేమం కోసమే తెలంగాణ ప్రభుత్వం బీసీ బందు పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, మునిసిపల్ ఛైర్మన్ చంద్రపాల్, జెడ్పీ వైస్ ఛైర్మన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఇంటింటికీ ధర్మ సమాజ పార్టీ ప్రచారం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ధర్మసామజ్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడం కోసం ఆదివారం పోతారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టింది. సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు బోయిన్ సదన్ మహారాజ్ మాట్లాడారు. నియోజక వర్గ పార్టీ నాయకులు చెంచల ఎల్లన్న, సతీష్ , అంజిబాబు, శ్రవణ్, కార్తీక్, శ్యామల, రమ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై వృద్ధులకు అవగాహన

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ సందర్భంగా ఆదివారం సమీకృత భవనాల కార్యాలయంలో ఓటు హక్కు పై వృద్ధులకు ఆర్డిఓ బెన్ శలోం అవగాహన కల్పించారు. 80 సంవత్సరములు పైబడిన సీనియర్ ఓటరల్లను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తహసిల్దార్ రవీందర్ రెడ్డి , ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అశోక్ ,హుస్నాబాద్ డిప్యూటీ తహసిల్దార్ సతీష్ కుమార్ , ఆర్ ఐ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛాంజలి

నవ తెలంగాణ కొండపాక: ఉమ్మడి కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని స్థానిక ఎల్లమ్మ దేవాలయ ఆవరణంలో ఆదివారం కొండపాక మండలాధ్యక్షులు మన్నెం శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు స్వచ్ఛాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ కమిటీలకు సంబంధించిన డేటాను మండల్ ప్రవాస్ పోతుగంటి రాందాస్ కు మన్నెం శశిధర్ రెడ్డి అందజేశారు. బిజెపి ఉమ్మడి కొండపాక మండల ప్రధాన కార్యదర్శిగా పండరి హరీష్ రావు, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బోడపట్ల కరుణాకర్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా రోడ్డ రాజును నియమించారు.

గణేష్ మండపాన్ని సందర్శించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, సందర్శించి వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక యూత్ సభ్యులు వినాయకుడి లడ్డు ని జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డికి ప్రసాదంగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, వినాయక యూత్ సభ్యులు పాల్గొన్నారు.

చెట్లపోతారంలో గణేషుడి లడ్డూకి రికార్డు ధర

నవతెలంగాణ-ఐడిబొల్లారం



గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని చెట్లపోతారం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలం పాటలో రికార్డు ధర పలికింది. అదే గ్రామానికి చెందిన మద్దూర్ పటేల్ బాలయ్య ఐదు లక్షల నాలుగు(రూ.5,00,004)కు వేలంపాటలో లడ్డుని కైవసం చేసుకున్నాడు. ఆ ప్రసాదాన్ని ఆప్త మిత్రుడు పులిగిల్ల శ్రీనివాస్ చారికి బాలయ్య బహుకరించాడు. అనంతరం భక్తులందరికీ ప్రసాదంగా పంచాలని వారి మిత్ర బృందాన్ని కోరారు. అనంతరం సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు బాలయ్యను, శ్రీనివాస్ చారిని, వారి మిత్రులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరేశంగౌడ్, రాములు, సత్యనారాయణ, అగ్రహారం శంకర్, నారబోయిని శ్రీనివాస్, ప్రదీప్ రాజు, నాగ రాజు, ప్రవీణ్, నగేష్, శ్రీరాములు, ఫ్రెండ్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రెండు లడ్డూలకు రూ.11 లక్షల 7 వేలు..



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీలో యంగ్ లయన్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం సాయంత్రం గణేష్ మండపం వద్ద జరిగిన లడ్డూల ప్రసాదం వేలం పాట పోటాపోటీగా సాగింది. మొదటి లడ్డూను పటాన్‌చెరు పట్టణం చెందిన పెద్ద బోయిన ప్రవీణ్ ముదిరాజ్ రూ. 3 లక్షల 56 వేలకు, రెండో లడ్డును ముదిరాజ్ బస్తికి చెందిన నాగసాని మోహన్ ముదిరాజ్ రూ. 7 లక్షల 51 వేలకు దక్కించుకున్నారు. లడ్డును దక్కించుకున్న వారిని యూత్ సభ్యులు సన్మానించి, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ లయన్స్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



మున్సిపాల్టీలోని వెంకటరెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గోపి, హనుమంతు, శివ, కృష్ణ, రాజారావు, భాస్కర్ రావు,రమేష్,రాజు, యూత్ కాంగ్రెస్ సతీష్, ప్రదీప్ పలాస, రాము,రవి తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-సదాశివపేట

ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1993-94 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం సదాశివపేట పట్టణంలోని బాలాజీ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనాడు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులు ప్రభాకర్, బోడగామ శ్రీశైలం, అశోక్ కుమార్, రుక్మారెడ్డి, అంబటి సురేష్, రవీంద్రనాథ్‌ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. 1993 -94 పూర్వ విద్యార్థుల సమితి అధ్యక్షులు పోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్నం సురేష్ కోశాధికారి గారెలా విజయ కుమార్, గౌరవ అధ్యక్షులు పట్నం వీరేశలింగం, తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీఆర్డీ సంగారెడ్డి డివిజన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సదాశివపేట



ఎన్పీఆర్డీ సంగారెడ్డి నూతన డివిజన్ కమిటీని ఆ కమిటీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శుల సమక్షంలో ఆదివారం ఎన్నుకున్నారు. కాగా నూతన కమిటీలో గౌరవాధ్యక్షులుగా వి.ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.బాలయ్య, అధ్యక్షులుగా గఫర్, కార్యదర్శిగా వెంకయ్య, కోశాధికారిగా కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా టి.సుధాకర్ లతోపాటు మరో 25 మందితో డివిజన్ కమిటీ ఎన్నిక అయ్యింది. ఈ సందర్భంగా ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి టి.గోపాల్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ఐదు శాతం ఇవ్వాలని ఉన్న జీవో నెంబర్ 1 పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు.

మత్స్యకారులకు లక్షా అరవై వేల చేప పిల్లల పంపిణీ



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని 13 గ్రామాలకు చెందిన మత్స్యకారులకు, రైతులకు లక్షా అరవై వేల చేప పిల్లలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత చేప పిల్లలను తమ చెరువుల్లో పెంచి మత్స్యకారులు రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. బంగారు తీగ, కట్ల బచ్చ, రోహి మూడు రకాల చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీశైలం, అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీ సర్ మౌనిక, మండల విద్యాధికారి డి.అంజయ్య, సిఆర్పి రాజేశ్వర్, పాల్గొన్నారు.

వట్‌పల్లి మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ వైస్ ప్రెసిడెంట్‌గా రామయ్య

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని కేరూరు గ్రామానికి చెందిన బి.రామయ్య మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితుల య్యారు. ఈ మేరకు మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ ఆయన నివాసంలో రామయ్యకు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. అనం తరం రామయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన దామోదర రాజనరసింహకు.. నియామకానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ రైతుగా కర్ణం రవికుమార్



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రస్థాయి ఉత్తమ రైతుగా జహీరాబాద్ ప్రాంతానికి చెందిన సమతా సైనిక్ దళ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఖండం రవికుమార్ ఎంపిక అయ్యారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు దీటుగా సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో అధిక దిగుబడులకు గాను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈ అవార్డు మరియు సన్మానాన్ని నిజాంబాద్ జిల్లా వర్ని జ్యోతి ఆడిటోరియంలో ప్రధానం చేశారు. కాగా రవికుమార్.. సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో అధిక దిగుబడులను తీస్తూ రైతులకు, జహీరాబాద్ ప్రజలకు ఆదర్శంగా నిలుసున్నాడు. అలాగే తనతో పాటు మరో 100 మంది రైతులకు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని ప్రోత్సహిస్తున్నాడు.

శుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

నవతెలంగాణ - చిన్నకోడూరు



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో మహిళలు, పారిశుధ్య కార్మికులతో కలిసి ఆదివారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె సీమలే దేశానికి పట్టు కొమ్మలనే మహాత్మా గాంధీ చెప్పిన మాటలను గుర్తు చేశారు. పల్లెలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే దేశం బాగుంటుందన్నారు. శ్రమ అనే భావం లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా శ్రమదానం చేయాలన్నారు. రోజు ఒక్క గంట పాటు శ్రమదానం చేయడం ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని, ఇంటి పరిసరాలలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దీంతో ఈగలు, దోమల వల్ల అనారోగ్యం బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరించి డంప్ షెడ్డులో ఎరువుగా మార్చడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, మండల కో ఆప్షన్ మెంబర్ సాధక్, పంచాయతీ కార్యదర్శి మునిరుద్దీన్, పారిశుధ్య కార్మికులు, ఆశావర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-తొగుట



దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ,పేద ప్రజలకు పెన్నిదిగా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఉంటున్నారని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల బరెంకల లక్ష్మి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం తుక్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి ఆదివా రం బియ్యం అందజేసి ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ అధ్యక్షుడు బరెంకల స్వామి,ఉపాధ్యక్షుడు జహం గీర్,మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పల య్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగాల కృష్ణ,కిసాన్ సేల్ అధ్యక్షుడు చిక్కుడు గోపాల్, బూత్ అధ్యక్ష లు దులం నర్సగౌడ్,యూత్ అధ్యక్షులు బోయిన స్వామి,నర్సింలు,కర్ణకర్,రాయమల్లు,లచ్చ గౌడ్, యాదయ్య, భాస్కర్, తుక్కాపూర్ గ్రామ సోషల్ మీడియా చిక్కుడు స్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాలకు అండగా మోహన్‌రెడ్డి

నవతెలంగాణ రాయపోల్



బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాలకు ప్రజాహిత ఫౌండేషన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆదివారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పిట్ల శ్రీను, శాతగళ్ళ నగేష్ ఇద్దరు ఇటీవల మృతి చెందారు. ఇట్టి విషయం తెలియగానే వారి కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటానని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. అనంతరం వారికి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్య పడవద్దని మనోధైర్యాన్ని తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటయ్య, సీనియర్ నాయకులు కుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, మండల నాయకులు తొర్రి మల్లేష్, స్వామి, షాదుల్, పరశురాములు, మల్లేష్ ,యాదగిరి, ప్రవీణ్ ,ప్రశాంత్, స్వామి, స్వామి ,నీరడి నవీన్, సోషల్ మీడియా నాయకులు నవీన్, అయ్యంగాల రవి, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల ప్రగతికి ప్రతీక జానకంపేట

- **ఐదేండ్లలో రూ.5 కోట్లతో సమగ్రాభివృద్ధి**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

నవతెలంగాణ-అమీన్‌పూర్



సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన గ్రామాలభివృద్ధికి జానకంపేటనే ఓ తార్కానమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రూ.5 కోట్లతో జానకంపేటలో చేపట్టిన నూతన గ్రామపంచాయతీ భవనం, సీసీరోడ్లు, కుల సంఘాల భవనాలు, క్రీడా ప్రాంగణం, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు, పల్లె ప్రకృతి వనం, తదితర అభివృద్ధి పనులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. కాగా సర్పంచ్ పాండు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ చౌరస్తా నుంచి పంచాయతీ వరకు భాజా భజంత్రీలు, బోనాలు, కోలాటం, గజమాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. జాతీయ స్థాయిలో అవార్డులు పొందుతున్నాయన్నారు. జానకంపేట లాంటి చిన్న గ్రామపంచాయతీనీ సైతం ఐదు కోట్లతో అభివృద్ధి చేశామంటే కేవలం సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమైందన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే ముదిరాజ్, ఎస్సీ కులస్తుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించడంతోపాటు ఎన్నికల అనంతరం గ్రామస్తుల అవసరాల కోసం ఆధునిక వసతులతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో జానకం పేట గ్రామ ప్రజలు సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణ, భాస్కర్ గౌడ్, శ్రీకాంత్, మల్లేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతలో ఉత్సాహంగా పాల్గొన్న గీతం విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'ఏక్ తారీఖ్ ఏక్ ఘంటా ఏక్ సాథ్' దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమంలో ఆదివారం హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. గీతమ్‌ని ఎన్ఎస్సీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, హౌస్ కీపింగ్ సిబ్బంది సహకారంతో అక్టోబర్ 1న, ఉదయం 10-11 గంటల వరకు విశ్వవిద్యాలయ పరిసరా లతో పాటు రుద్రారంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని కూడా శుభ్రపరిచారు. మహాత్మాగాంధీ జయంతికి ఒకరోజు ముందు, ఆయనకు నివాళులర్పించే లక్ష్యంతో, స్వచ్ఛత కోసం అన్నివర్గాల పౌరులు స్వచ్ఛందంగా కృషివేయాలని ప్రధాని ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గ్రామ సర్పంచ్ పి.సుధీర్ రెడ్డి, ఉపసర్పంచ్ యాదయ్య,పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ఎంపీవో హరిశంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఎనిసీసీ ఆఫీసర్ శంకర్, పాఠశాలలోని ఎనీసీసీ క్యాడెట్లు చురుగ్గా పాల్గొన్నారు. ఈ సమష్టి కృషి ద్వారా, పరిశుభ్రత ప్రాముఖ్యతను నొక్కి చెప్పడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించడం పట్ల ప్రతి వ్యక్తిలో బాధ్యతాయుత భావాన్ని కలిగించడాన్ని గీతం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో పాల్గొన్న వారంతా పరిశుభ్రత కోసం తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

'ఎన్నికల్లో మాకు అవకాశం కల్పించండి'

నవతెలంగాణ-కొండాపూర్



రానున్న ఎలక్షన్లలో తమకు అవకాశం కల్పించాలంటూ మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహకు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాపు మలిశెట్టి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బడంపేట మల్లేశం, సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు కొమరయ్య కురుమ ఆధ్వర్యంలో వినతి పత్రం ఆదివారం అందజేశారు. అనంతరం వారు సంయుక్తంగా మాట్లాడుతూ... రాష్ట్ర జనాభాలో 16శాతం జనాభా కలిగి ఉన్న కురుమలకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయటకు కురుమలకు అవకాశం కల్పించాలన్నారు. కర్ణాటక మహారాష్ట్రలో ఉన్నట్టే ఎస్టి రిజర్వేషన్ కల్పించాలని, కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 16శాతం బడ్జెట్ కేటాయించాలన్నారు. గతంలో లాగా గొర్రెల యూనిట్లకు పావుల వడ్డీ కింద తీసుకున్న లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేయాలన్నారు. కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప మందిరాల వద్ద సేవలందిస్తున్న పూజారులకు దూప దీప నైవేద్య పథకం కింద జీతభత్యాలు కల్పించాలని, కురుమ గొర్రెల మేకల పెంపకదారులకు రూ.5000 పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాబు మలచెట్టి, కరికే సత్యనారాయణ, ఆర్ కిష్ట య్య, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, సంగారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులు కొముర‌య్య కురుమ, శ్రీనివాస్, తులసి దాస్, శశి, ప్రభాకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో కాషాయ జెండా ఎగరడం ఖాయం

నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని మహ్మద్ షాపూర్ బీజేపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షులు కావేటి బాబు మండల నాయకులు రామస్వామి గౌడ్ లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు ధీమా వ్యక్తం చేశారు.దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి బీజేపీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు పట్టుదల ఎంతో గొప్పదని కొనియాడారు నరేంద్రమోడీ అవలంబిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ తీర్థం తీసుకుంటున్నారని వారు గుర్తు చేశారు గ్రామంలో బీజేపీ మద్దతుగా పార్టీలోకి ఆకర్షణ చూపుతున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామస్వామి గౌడ్, బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బాబు మోహన్ స్వామి నవీన్ మురళిదర్ రెడ్డి చంద్ర శేఖర్ ప్రశాంత్ అనిల్ కర్ణాకర్ సతిష్ రెడ్డి సంజీవరెడ్డి స్వామి సతిష్ భూపాల్ బాబు పాల్గొన్నారు.

పందిల్లలో వార్డుల పరిశుభ్రత

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని వార్డులలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డులో శ్రమదానంతో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలో 20 వార్డులో 430 మందితో ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలను, ప్లాస్టిక్ కవర్లను, డ్రైనేజ్ క్లీనింగ్ వంటి కార్యక్రమాలు ఒక గంట సేపు శ్రమదానం చేశారు. ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ అనిత రెడ్డి , కమిషనర్ రాజశేఖర్ , శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, రవికుమార్, జవాన్ సారయ్య ,ప్రభాకర్ , టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

21వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

నవతెలంగాణ-తొగుట

అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెపై ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె మరింత ఉదృతం చేస్తామని అన్నారు. ఆదివారంతో తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె 21వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికా రంలోకి రాగానే అంగన్వాడీలకు ఎలాంటి సమస్యలు ఉండవని అనుకుంటే అధికారుల వేధింపులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలకు విద్య నేర్పేందుకు,గర్భవతులకు,బాలంతలకు పాలు, గుడ్లు,పంపిణీ చేసేందుకు మేము ఎంతో చేస్తూ ఇలా అనేక సేవలు అందిస్తున్నామని తెలి పారు. ఇప్పటి కైనా అంగన్వాడీ సమస్యలు త్వర గా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

పటాన్చెరు ఓ మినీ ఇండియా..

- **పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**
- **సాయినగర్ కాలనీలో రూ.2.40 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం**

నవతెలంగాణ-రామచంద్రాపురం



పటాన్చెరు నియోజకవర్గం అన్ని ప్రాంతాల మతాల వాసులకు నిలయంగా.. ఓ మినీ ఇండియాగా మారిందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రపురం డివిజన్లోని శ్రీ సాయి నగర్ కాలనీలో ఆదివారం సుమారు రూ.2.40 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేష్ శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీ సొసైటీ కోసం స్థలాన్ని ఉదారంగా అందించిన అమీన్పూర్ వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీలలో ఉన్న సమస్యలను పంచలంతలుగా పరిష్కరిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధికి ఓటు వేసి తమను ఆదరించాలని ప్రజలను కోరారు. కార్పొరేటర్ పుష్ప నగేష్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అన్నిటిని నెరవేరేస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా చూస్తున్నామని అన్నారు. కాలనీ వాసులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తన వద్దకు వచ్చి సంప్రదిస్తే వాటి పరిష్కారానికి ధనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య ఆదర్శ్ రెడ్డి పరమేష్ కుమార్ గౌడ్ లక్ష్మణ్ రవికిరణ్ దామోదర్ రెడ్డి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే, కార్పొరేటర్‌ను కాలనీవాసులు మంగళ హారతులు, డప్పు వాయిద్యాలు, టపాసులు కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు.

ఈనెల 7న జహీరాబాద్‌లో మంత్రి పర్యటన

నవతెలంగాణ-జహీరాబాద్



ఈనెల 7వ తేదీన జహీరాబాద్ నియోజకవర్గంలో మంత్రి హరీశ్‌రావు పర్యటన ఖరారు అయినట్టు టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నరోత్తం, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌లు తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని హొతీ కే దగ్గర నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను ఆదివారం వారు పరిశీలించారు. కాగా మంత్రి పర్యటనలో ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులకు తెలిపారు. ఇండ్ల లబ్దిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని.. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. జహీరాబాద్ పట్టణంలోని భాగారెడ్డి స్టేడియంలో బహిరంగ సభను ఏర్పాటు చేసి అందులో గృహలక్ష్మి లబ్దిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేస్తారన్నారు. అలాగే న్యాల్కల్ మండలంలోని మిర్జాపూర్, జహీరాబాద్ మండలంలోని బూడిదిపాట్లలో కూడా ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీవరైజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ , బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మోహిఉద్దిన్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు మహంకల్ సుభాష్, తాంజీం, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మోతి రామ్, జహంగీర్, రాములు నేత, నాయకులు ఇజ్రాయేల్ బాబీ, వైజ్యనాత్, వెంకట్ సాగర్, అధికారులు డీఎం హౌసింగ్ శ్రీనివాస్, ఈఈ పబ్లిక్ హెల్త్ వీరప్రతప్ పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ..





నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో మిలాద్ ఉన్ నబీ పండగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ వార్డుల నుంచి వాహనాలను ప్రత్యేకంగా అలంకరించి.. యువకులు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. జాతీయ రహదారి గుండా ఈ ర్యాలీ ఈద్గా మైదానం వరకు కొనసాగింది.

5 జంటలకు వివాహాలు..

జహీరాబాద్ పట్టణంలోని ఈద్గాలో సామూహిక వివాహ వేడుకల్లో భాగంగా ఐదు జంటలకు వివాహాలు నిర్వహించారు. అలాగే వారి దాంపత్య జీవితానికి కావాల్సిన బడి బాసన్లు, మంచం, బీరువా లాంటి వస్తువులను కూడా నిర్వాహకులు అందించారు. ఈ కార్యమంలో టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ వై.నరోత్తం, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దేవి ప్రసాద్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ , మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఉజ్వల రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాజా మియా జహంగీర్, ముస్లిం మత పెద్దలు వివాహాల నిర్వాహకులు గోరేమియా సికందర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం అభినందనీయం

మిలాద్ ఉన్ నబీ పండగ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని యువకులు రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. రక్తదానం చేసిన యువకులకు ధ్రువీకరణ పత్రాలను అందించి అభినందించారు.

ఐడీఏబొల్లారం : బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅ తిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు మునీర్ , కధీర్, అస్లాం, ఆజామ, అమీర్, సలీం, అపు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేత, మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి కూడా ఈ ఉత్సవాల్లో పాల్గొని.. మాట్లాడారు. అందరికీ మిలాద్ -ఉన్- నబీ పర్వదిన శుభాకాం క్షలు తెలిపారు. సర్వమత సహనాన్ని పాటిస్తూ గణేష్ నిమజ్జనం సందర్భంగా లిమిలాద్ -ఉన్-నబీలి పండుగను పెద్ద మనసుతో వాయిదా వేసుకున్న ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. ఇలానే హిందూ.. ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదాన్ని దేశ వ్యాప్తంగా నినదిస్తు ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న ప్రతీఒక్కరికి ధన్యవాదాలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



నీలం మధుకు మద్దతుగా.. 'నిలబెడదాం.. గెలిపిద్దాం' అనే నినాదంతో పటాన్‌చెరు పట్టణం నుంచి బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం వరకు జరిగిన మహా పాదయాత్రలో వేలసంఖ్యలో పాల్గొన్న సబ్బండ వర్గాల ప్రజానీకా నికి అమీన్‌పూర్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, రామచంద్రపురం మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖదీర్‌లు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజన బిడ్డ చట్టసభల్లో అడుగు పెడుతేనె సామాజిక న్యాయం సాధ్యమని నమ్మి నీలం మధుకు వేలాదిమంది సబ్బండ వర్గాల ప్రజలు మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. తాను అధికారంలో లేకపోయినా సబ్బండ వర్గాల ప్రజల కోసం కృషి చేస్తున్న నీలం మధు లాంటి వ్యక్తికి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే బహుజనుల బతుకులు బాగుపడతాయన్నారు. మహా పాదయాత్రకు వేలసంఖ్యలో హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో బహుజన సబ్బండ వర్గాలు ఐక్యమత్యంతో ముందుకు కదిలి.. నీలం మధును ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మహేష్, కిషోర్, వీరెష్, రమేష్, వెంకట సంజయ్, రాములు, మల్లికార్జున్, శివ, ముకేష్, శివ, యెన్ ఎమ్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా పోరాట సమితి సమీక్షా సమావేశం



నవతెలంగాణ-బెజ్జంకి

బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ లబ్దికోసమే బెజ్జంకి మండలాన్ని ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా సిద్దిపేట జిల్లాలో కలిపి ప్రజలను, యువతను, విద్యార్థులను, ఉద్యోగస్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో కరీంనగర్ జిల్లా పోరాట సమితి సమన్వయ కమిటీ అధ్వర్యంలో అఖిలపక్షం నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాంతియుత పోరాటంతో న్యాయబద్దంగా మండలాన్ని యథావిధిగా తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపాలనే లక్ష్యంతో కార్యచరణ రుపోందించి పోరాటం చేస్తామని అఖిలపక్షం నాయకులు తెలిపారు.సీపీఐ, కాంగ్రెస్,బీఎస్పీ,బీజేపీ,డీఎస్పీ నాయకులు నిమ్మ ధర్మారెడ్డి,మైల ప్రభాకర్, దోనే వెంకటేశ్వర్ రావు,మానాల రవి, శానగొండ శరత్,పెద్దొల్ల శ్రీనివాస్,లింగాల శ్రీనివాస్, దొంతరవేణి శ్రీనివాస్,లింగాల సురేశ్ మహారాజ్,ఉపేందర్, ప్రజా సంఘం నాయకుడు రాసూరి మల్లికార్జున్ తదితరులు హజరయ్యారు.

నిరసన ర్యాలీని విజయవంతం చేద్దాం



– బీసీ మండల కన్వీనర్ సీనియర్ రిపోర్టర్ బలరాం ముదిరాజ్

నవతెలంగాణ జగదేవపూర్ : అక్టోబర్ నాలుగో తేదీన గజ్వేల్ పట్టణంలో నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన నిరసన ర్యాలీని రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగే విధంగా విజయవంతం చేద్దామని బీసీ మండల కన్వీనర్ సీనియర్ రిపోర్టర్ బలరాం ముదిరాజ్ తెలిపారు. జగదేవపూర్ బీసీ ఐక్యవేదిక మండల కన్వీనర్గా రిపోర్టర్ బలరాం ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్బంగా ఆదివారం జగదేవపూర్ ముదిరాజ్ యువత ఆధ్వర్యంలో బిసి ఐక్యవేదిక మండల కన్వీనర్ రిపోర్టర్ బలరాం ముదిరాజ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల బీసీ కన్వీనర్ రిపోర్టర్ బలరాం ముదిరాజ్ మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా ఎదిగే దిశగా కృషి చేస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో బీసీ కమిటీ తో పాటు ప్రత్యేకంగా ముదిరాజ్ సంఘం ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగే విధంగా అలాగే అక్టోబర్ 4న గజ్వేల్ పట్టణంలో ముదిరాజ్ గర్జన నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలు అతీతంగా జిల్లా నలుమూలల నుండి ముదిరాజ్ బిడ్డలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నామన్నారు. మండల వ్యాప్తంగా ముదిరాజులందరూ నిరసన ర్యాలీని విజయవంతం చేసేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1989-90 సంవత్సరంలో, పదో తరగతి చదువుకున్న విద్యార్థులు, ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా, మెమొంటలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తమ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు

బాలల కథలు బహుపసందు

నవ తెలంగాణ - సిద్దిపేట

బాల సాహిత్యంలో వచ్చే కథలు బాలలకు బహు పసందును పంచుతాయని కథల తాతయ్య ఎన్నవెల్లి రాజమౌళి అన్నారు. సిద్దిపేటలో ఆదివారం ప్రముఖ బాలసాహితీవేత్త పైడిమర్రి రామకృష్ణ రచించిన జోర్దార్ కథలు పుస్తక సంపుటిని పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల కోసం ఎంత చేసిన తక్కువేనని, బాలసాహిత్య పుస్తకాలు బాలలకు చేరాలని అన్నారు. బాలసాహితీవేత్త ఉండ్రాళ్ల రాజేశం మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో వచ్చిన ఇట్టి కథలు తెలంగాణ ప్రాంతంలోని బాలల వికాసానికి ఎంతగానో తోడ్పడుతాయని, బాలల కోసం వివిధ ప్రక్రియలో పుస్తకాలు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కవులు బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, శ్రీచరణ్ సాయిదాస్ పాల్గొన్నారు.

ఎంపీపీ సన్మానించిన యూత్ నాయకులు

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డిని మండల కేంద్రానికి చెందిన యూత్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై యూత్ నాయకులు ఎంపీపీతో చర్చించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ యువతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. యువత ఏ సమస్యలో ఉన్న పరిష్కరిస్తానని అని హామీ ఇచ్చారు. యువకులు రాజకీయాలలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. పిఏసిఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య,వార్డ్ సభ్యులు కోడిపల్లి కళ్యాణినరేష్ బిఆర్ఎస్ యూత్ మద్దూరు మండల అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జీలు పాకాల కిరణ్ కుమార్, యూత్ నాయకులు పిడిశెట్టి గౌరీష, నరేష్, కిరణ్, సుజిత్, పవన్ పాల్గొన్నారు.

మిత్ర బృందం ఆర్థిక సాయం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

చిన్న చిన్న సమస్యలకు పరిష్కారం చేయకుండా ఆవేశాలకు పోయి పిల్లలను అనాథలు చేయవద్దని ఆపన్న అస్తమిత్ర బృందం అధ్యక్షులు పాషికంటి బాల్ చంద్రం అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా మాసాయిపేటలో తలిదండ్రులను కోల్పోయి అనడలుగా మారిన ముగ్గురు చిన్నారులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలు క్షణిక ఆవేశంలో తల్లి తండ్రులు కాశమైన మహేష్ ట్రైన్ ప్రమాదంలో, హేమలత ఇంట్లో ఉరి వేసుకొని ఒకే రోజు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడమే కారణమన్నారు. ప్రస్తుతం ముగ్గురు పిల్లలు వాళ్ల నానమ్మ తాత సమక్షంలో జీవిస్తున్నారని పేర్కొన్నారు. వీరి పరిస్థితిని చూసి వారి కుటుంబానికి మా వంతు సాయంగా నగదు రూ.15 వేలు,నెలకు సరిపడ కిరాణం,50కేజీల బియ్యం, బట్టలు మొత్తం రూ.20 వేల తో సమానం అందివ్వడం జరిగిందన్నారు. తక్షణమే అక్కడికి వచ్చిన గ్రూప్ సభ్యులు వ్యక్తిగతంగా, శ్రీధర్ మిత్రులు కలిపి రూ. 15 వేల వరకు అందివ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోషాధి కారి కొల్లూరి శ్యామ్ ప్రసాద్, సభ్యులు , ధనరాజ్, కృష్ణా, సత్యనారాయణ, సాయి చంద్, శ్రీధర్ , రాణి, నాగభూషణం, విశ్వేశ్వర రావు, శ్రీనివాస్ శర్మ, హరికిషన్ రావు, శ్రీను పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి విజయ డైరీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మాముల గ్రామానికి చెందిన డాకూరి భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మృతురాలు కుటుంబానికి, విజయ పాల డైరీ తరపున విజయ పాల ఉత్పత్తి డైరీ ఛైర్మెన్ డాకూరి తిరుపతి రెడ్డి రూ.5 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి దారులకు ఏ సమస్య ఎదురైన అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. వైస్ ఛైర్మెన్ వెల్ది గోపాల్ రెడ్డి,డైరెక్టర్లు పెద్దపూట్ల నర్సింహ రెడ్డి, కూస నర్సింహులు, నూకల మాధవ రెడ్డి,బూసరాజు బిక్షపతి, పాల ఉత్పత్తిదారులు పూట్ల శ్రీధర్ రెడ్డి, కూస రాజు, పుప్పాల వెంకటేష్, దండబోయిన ప్రభాకర్ పాల్గొన్నారు.

వైభవోపేతంగా వినాయక నిమజ్జనం

నవ తెలంగాణ- దుబ్బాక

పురపాలిక పరిధిలోని లచ్చపేట 10, 11వ వార్డుల్లో ఏర్పాటు చేసిన 8 వినాయక విగ్రహాల నిమజ్జనం వైభవోపేతంగా జరిగింది.ఛత్రపతి యువజన సంఘం,ఇతర సంఘాల అధ్వర్యంలో వినాయకుడి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.యువకుల నృత్య ప్రదర్శన,కోలాటాలతో గణనాథులను దుబ్బాక పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో ఆదివారం నిమజ్జనం చేశారు.ఛత్రపతి యువజన సంఘం సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన కురాడపు నర్సింహులు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్నా సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు , చాట్లపల్లి సర్పంచ్ రచర్ల నరేష్ ఆదివారం వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అందించిన వారిలో సర్పచ్ బాల్ లక్ష్మీ ఐలయ్య, మండల బి సి సెల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, మండల బి అర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీను, గ్రామ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ గ్రామ బి అర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అనిల్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జితేందర్ రెడ్డి,కృష్ణమూర్తి,నాగయ్య, నాగరాజు, సతీష్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెనా శ్రమదానం













నవతెలంగాణ-మద్దూరు: స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహించారు, ఈ సందర్భంగా మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు ,అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచుల ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమాన్ని చేశారు, కార్యక్రమంలో సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ వర్గల్ : మండలంలోని నవోదయ విద్యాలయ విద్యార్థులు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో మరియు బస్టాప్ ఆవరణలో విద్యార్థులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ డి. రాజేందర్ మాట్లాడుతూ స్వచ్ఛత, పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కోసం క్షేత్ర స్థాయిలో విద్యార్థులు స్వచ్ఛ హి సేవ కార్యమంలో పాల్గొన్నారని అన్నారు. ఈ సేవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్, జాన్, హైమావతి, మరియ విద్యార్థులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ పట్టణం లోని సరస్వతీ విద్యా మందిరం ప్రాంగణంలో భారత్ స్వాభిమాన్ పతంజలి యోగ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేష్ బాబు, సరస్వతీ విద్యా మందిరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయినాథ్ రెడ్డి,నెహ్రూ యువ కేంద్రం జిల్లా ప్రభారి దేశబోయిని నర్సింలు, భారత్ స్వాభిమాన్ జిల్లా అధ్యక్షుడు డా" వంగాల రంగాచారి, పతంజలి యోగ సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారు నరేంద్ర, గజ్వేల్ పట్టణం అధ్యక్షుడు జంగ రాజేశం, యోగ సాధకులు, గడ్డమీది ఆంజనేయులు, ఎన్నం బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, నరహరి, వేమూరి ఆంజనేయులు విద్యార్థులు పాల్గొని పనికి రాని కలుపు మొక్కలు తీసివేసి పరిసరాలు పరిశుభ్రం చేశారు.

నవతెలంగాణ-బెజ్జంకి : ప్రజలందరూ గ్రామాల పరిశుభ్రతకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ఎంపీడీఓ దమ్మని రాము సూచించారు.అదివారం ప్రభుత్వం చేపట్టిన ఒక గంట శ్రమదాన కార్యక్రమం మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల అవరణం సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,ఎంపీడీఓ దమ్మని రాము,ఎంపీడీఓ విష్ణువర్ధన్,పంచాయతి కార్యదర్శి ప్రనీత్ రెడ్డి,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులతో కలిసి శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేశారు.బీఆర్ఎస్ నాయకుడు గుభిరే మల్లేశం,అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం నంగునూరు గ్రామ పంచాయితీలో శ్రమదానం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు నంగునూరు గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, సోసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎం.డి. రహీం, వార్డు మెంబర్ దేవులపల్లి గణేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉల్లి మల్లయ్య, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, బీఆర్ఎస్వీ నియోజవర్గ ప్రచార కార్యదర్శి దేవులపల్లి కృష్ణ, సిర్రం సంపత్, గౌరబోయిన స్వామి, పద్మ, అనిత, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు

నవ తెలంగాణ - సిద్దిపేట : స్వచ్ఛత కోసం 1గంట శ్రమదానంకై పౌరులందరూ కలిసి ఏక్ తారీక్ ఏక్ గంటే ఏక్ సాత్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, మున్సిపల్ చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు లు అన్నారు. ఆదివారం పట్టణంలో ని 43 వార్డులలో ఎడ్యుకేషనల్ ఇన్స్టిటుషన్స్, పర్యాటక ప్రదేశాలలో, మార్కెట్ స్థలాలు, ఆసుపత్రుల పరిసర ప్రాంతాలు, గృహ నివాస ప్రాంతాలు, మెయిన్ రోడ్లు తదితర బహిరంగ ప్రదేశాలలో పరిశుభ్రంగా ఉండుటకు వార్డు కౌన్సిలర్ లు, అధికారులు కలిసి వార్డులో యువతతో,పట్టణ ప్రజలతో కలిసి వార్డులలో ఏక్ తారీక్ ఏక్ గంటే ఏక్ సాత్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఎర్ర చెరువు వద్ద వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ సంపత్ కుమార్ తో కలసి వారు చెత్తను తొలగించారు. అన్ని వార్డులలో చెత్తను తొలగించిన అనంతరం కార్యక్రమం లో స్వచ్ఛందగా పాల్గొన్న యువతకు,పట్టణ ప్రజలకు, సఫాయి మిత్ర చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్యకలాపాలను చేపట్టినందుకు వార్డుకు 5 మందికి ప్రశంస పత్రాలను అందచేసి, అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

23వ వార్డులో..

స్వచ్ఛత హి సేవాలో భాగంగా ఏక్ గంటా ఏక్ తారీకు ఏక్ సాతి ఏనామస్ లో భాగంగా ఆదివారం 23 వార్డులో ఉదయం గంట వరకు పరిశుభ్రత కోసం శ్రమాధానం చేసినట్లు వార్డ్ కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు శుభ్రం, పరిసరాలు శుభ్రం చేసిన మున్సిపాలిటీ సంబందించిన వర్కర్ లు 5 మందికి ప్రశంస పతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పర బోయిన సత్యం, భాగ్య, పద్మ, లావణ్య, వనిత, దయాకర్, కృష్ణ, సూర్యనారాయణ, బాలయ్య, నాయకం కరుణాకర్, నాయక్ నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే ఇవ్వాలి

ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి

సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సుందబోయిన ఎల్లయ్య



నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే ఇవ్వాలని ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని సీ ఐ టీ యూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగవ రోజు తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గత సంవత్సరం వేతనాలు రూ2000/- పెంచితూ జీవో నెంబర్ 8 విడుదల చేయడం జరిగిందని నేటికీ అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. పేద విద్యార్థులకు సేవ చేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్షత పాటిస్తుందని అన్నారు. గత సంవత్సరం నుండి వంట చేసిన కూరగాయలు ,గుడ్ల బిల్లు పూర్తిగా రాలేదని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల జీవితాలు అప్పుల ఊబిలో నెట్టబడుతున్నాయని అన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ అమలు చేయాలని యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సీ ఐ టీ యూ నాయకులు వెంకట్ చారి అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బాలలక్ష్మి నాయకులు బాసయ్య, భాగ్యమ్మ లక్ష్మీ, అమృత, యాదమ్మ ,రెహనా, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసేవి బీజేపీ, కాంగ్రెస్

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవ తెలంగాణ మిరు దొడ్డి

మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం అక్బర్పేట బొంపల్లి మండలం మోతే గ్రామంలో నూతన గ్రామపంచాయతీని ప్రారంభించారు అనంతరం ఎస్సీ కమిటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతే గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు గ్రామానికి ఎంతో కల వచ్చిందని అన్నారు తెలంగాణ ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చిన తర్వాత మంత్రి హరీష్ రావు సహకారంతో నియోజవర్గంలో అధికంగా నిధులు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు గ్రామంలో సిసి రోడ్లతో పాటు కుల సంఘాల భవనాలు వంటి కనీస సౌకర్యాలను గ్రామంలో అభివృద్ధి చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు కాంగ్రెస్ బిజెపి నాయకులు మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి చేసింది ఏముందని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి జెడ్పిటిసి లక్ష్మీ లింగం ఎంపీపీ గజ్జల సాయిలు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్ శ్రీనివాస్ తుమ్మల బాలరాజు బాల నరసింహులు పాల్గొన్నారు.

ప్రైవేటు టీచర్లు, సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ, ఎఫ్డీసీ చైర్మన్ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారంగజ్వేల్ పట్టణంలోని సాయి జి డి ఆర్ స్కూల్ లో ప్రైవేట్ టీచర్స్, సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్డిసి వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి జీ డి ఆర్ స్కూల్ లో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు సహకారంతో సిద్దిపేట జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించమన్నారు. గజ్వేల్ డివిజన్ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, వారి కుటుంబానికి ఉచిత ఆరోగ్య పరీక్షలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మన గజ్వేల్ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారిని మనము తెలంగాణలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలన్నీ అందరూ ఉపయోగించుకొవలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఉపాధ్యాయులంతా ఈ ఉచిత శిబిరాన్ని వినియోగించుకోవాలని హరీష్ అన్న కోరిక మేరకు అందరూ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. అంతేకాకుండా సిద్దిపేట పట్టణంలో ఈ నెల 13వ నాడు జరిగే మెగా ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొని వారి సమస్యలు సాల్వు చేసుకోవాలన్నారు.ఇలాంటి కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో చేయడానికి సహాయం చేసిన మంత్రి హరీష్ రావుకిధన్యవాదాలు తెలిపారు.సిద్దిపేట జిల్లా ట్రాస్మా అధ్యక్షులు సోమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్ మేట్టయ్య, కౌన్సిలర్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,ట్రెజరర్ కుంట రాజు, ప్రధానోపాధ్యాయులు అంబదాస్, చంటి, విశ్వనాథ్, మహేష్, దయాకర్, ఇన్నారెడ్డి, శ్రీమతి విజయలక్ష్మి నవీన్, మనోజ్, కరుణాకర్రెడ్డి, ప్రభాకర్, మోహన్, ప్రేమ్‌బాబు, సంతోష్, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు శ్రీ మోహన్, పిఆర్టీ చిన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ బెజ్జంకి మండలం

వడ్లూర్ ప్రగతి నివేదన సభలో ఎమ్మెల్యే రసమయి



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక కృషితో అభివృద్ధికి కేరాఫ్‌గా బెజ్జంకి మండలం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వడ్లూర్ గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రగతి నివేదన సభలో ఎమ్మెల్యే రసమయి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేస్తున్నది సీఎం కేసీఆరేనని.. ముందస్తు దృష్టితో దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాగిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనన్నారు. సీఎం కేసీఆర్,మంత్రి హరీశ్ రావు ప్రత్యేక శ్రద్ధతో మండలం అభివృద్ధి సాధిస్తుందని.. సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం కూరగాయల వారసంత, మహిళ సంఘ భవనం, కబరిస్తాన్ నిర్మాణానికి మంజూరీ పత్రాలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గాండ్ల తిరుపతి, పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కవిత,ఏఎంసీ చైర్మన్ చంద్రకళ, సర్పంచ్ నలువాల అనిత పాల్గొన్నారు.

వీరాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో నిర్మించనున్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం, రెడ్డి సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.సర్పంచ్ గన్నమనేని అనిత,ఎంపీటీసీ ముక్కీస పద్మ,ఉప సర్పంచ్ భాస్కర చారి,రెడ్డి జేఏసీ నాయకులు చెన్నారెడ్డి,అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు దేవదాస్,సుధీర్ రావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐఓసీ భవనం సిద్ధం





నేడు మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభం

నవ తెలంగాణ- దుబ్బాక

మండల కేంద్రానికి వివిధ పనుల కోసం వచ్చే వారికి ఏ కార్యాలయం ఎక్కడ ఉందో తెలియక ప్రజలు ఆపసోపాలు పడుతున్నారు. ప్రజలు తమ పనులు నిమిత్తం ఆఫీసర్లను కలవడానికి పలుచోట్ల తిరగడం దీంతో వారికి కలుగుతున్న ఇబ్బందుల దృష్ట్యా పరిపాలన సౌలభ్యం కోసం ఒకే చోట పలు శాఖల కార్యాలయాలతో కూడిన సమీకృత భవన సముదాయ (ఐఓసీ) నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.అందులో భాగంగా దుబ్బాక పురపాలిక పరిధిలోని చేర్వాపూర్ వార్డులో 4 ఎకరాల్లో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్(ఎస్ డి ఎఫ్) నిధులు రు.17 కోట్ల వ్యయంతో 2017 లో మంత్రి హరీష్ రావు చేతుల మీద శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఏళ్ల తరబడి మందకొడిగా సాగిన ఐఓసీ పనులు గత నెల రోజుల నుంచి శరవేగంగా జరుగుతున్నాయి.జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనుల్లో వేగాన్ని పెంచారు.దాదాపు సెప్టెంబర్ నెలాఖరుకు పనుల్ని పూర్తి చేసిన అధికారులు ఎన్నికల షెడ్యూల్ వెలువడేందుకు ముందుగానే పనులు పూర్తిచేసి ప్రారంభించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.అక్టోబర్ 2 న మంత్రి హరీష్ రావు చే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఒకేచోట 8 కార్యాలయాలు

ఓ దాత ఇచ్చిన నాలుగు ఎకరాల్లో ఆరేళ్ల క్రితం చేపట్టిన ఐఓసీ పనులు దాదాపు పూర్తయ్యాయి.ఒకే చోట 8 ప్రభుత్వ కార్యాలయాల్ని ఏర్పాటు చేస్తున్నారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం,మండల తహశీల్దార్ కార్యాలయం, పంచాయతీరాజ్ కార్యాలయం, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కార్యాలయం, ఉద్యాన శాఖ అధికారి కార్యాలయం,మరో రెండు కార్యాలయాలకు గదుల్ని ఏర్పాటు చేశారు.

నవ తెలంగాణ- దుబ్బాక

దుబ్బాక పురపాలికలో మానవ విసర్జితాల ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం (ఫీకల్ స్లడ్జ్ ట్రీట్ మెంట్ ప్లాంట్-ఎఫ్.ఎస్.టీ.పి) నిర్మాణం దాదాపు పూర్తయింది.పురపాలిక పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి దుంపలపల్లి వెళ్లే మార్గంలో ఉన్న ఒకటిన్నర ఎకరం స్థలంలో రూ.73 లక్షల (పట్టణ ప్రగతి నిధులు) తో ఎఫ్.ఎస్.టి.పి ప్లాంటు నిర్మాణం చేపట్టారు.2021 డిసెంబర్ 31 న రాష్ట్ర ఆర్థిక,వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుచే ఈ ప్లాంటు పనులకు శంకుస్థాపన చేయబడింది.

ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు

స్వచ్ఛ భారత్ లో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కృషితో పట్టణాల్లో బహిరంగ మల,మూత్ర విసర్జన నిషేధితమైంది.తద్వారా ప్రతి ఇంట్లో మరుగుదొడ్ల నిర్మాణం జరిగి వినియోగం పెరిగింది.ఫలితంగా నేడు ఇళ్లలో నిండిన మరుగుదొడ్డికి సంబంధించిన సెప్టిక్ ట్యాంకుల నుంచి మలాన్ని కొందరు వ్యాపారులు ట్యాంకర్ల ద్వారా రవాణా చేస్తూ,పట్టణ శివారు ప్రాంతాలు,గ్రామ చెరువుల్లో పారవేస్తున్నారు.దీంతో ప్రజలు అనారోగ్యాలకు గురై వ్యాధుల బారినపడుతున్నారు.దీన్ని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో మానవ ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాలను నిర్మిస్తోంది.ఇండ్లలో నిండిన మానవ మల వ్యర్థాలను ట్యాంకర్ల ద్వారా ఎఫ్.ఎస్.టీ.పీ కేంద్రానికి తరలిస్తారు.పలు పద్ధతుల్లో ఈ వ్యర్థాలను దశల వారీగా శుద్ధి చేసి సేంద్రీయ ఎరువుగా తయారుచేస్తారు.ఈ ఎరువును పొలాల్లో,ఇతర వ్యవసాయ పంటల సాగుకు వినియోగించుకోవచ్చు.

6 రకాల యంత్రాలచే మల వ్యర్థాల శుద్ధీకరణ

ఏడాదిన్నర క్రితం మల వ్యర్థాల శుద్ధీకరణ కోసం ఈ నిర్మాణ పనులను ప్రారంభించారు.పనులు పూర్తయి వివిధ యంత్ర పరికరాలు బిగించడంతో ప్రారంభానికి సిద్ధమైంది.చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం, మల వ్యర్థాలను శుద్ధి చేసేందుకు వీలుగా 4 గదులను నిర్మించారు.వీటిలో 6 రకాల యంత్రాలను (ట్రాన్ స్ఫర్ స్టేషన్, క్లారిఫైయర్, ఎయిర్ బ్లోయర్, థర్మల్ ప్రాసెసింగ్ మీటర్లు, కన్వేయర్ మోటార్లు, ఫర్ద్ స్క్రూ కన్వేయర్ యంత్రాలు) ఏర్పాటు చేశారు.నీటి వ్యర్థాల నిల్వలకు సంపులను నిర్మించారు.ఎఫ్.ఎస్.టి.పీ కేంద్రంలో వివిధ యంత్ర పరికరాల బిగింపు ప్రక్రియ పూర్తయిందని అక్టోబర్ 2 న మంత్రి హరీష్ రావు చే ప్రారంభానికి సిద్ధంగా ఉంచామని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేశ్ రెడ్డి తెలిపారు.

గత ప్రభుత్వాల అసమర్ధ పాలనలో రాష్ట్రం కనీస సౌకర్యాలకు నోచుకోలేదు

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

గత ప్రభుత్వాల అసమర్ధ పాలనలో రాష్ట్రం కనీస సౌకర్యాలకు నోచుకోలేదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. చేర్యాల మండల పరిధిలోని గుర్జకుంట,వేచ రేని గ్రామాల్లో ఎన్ఆర్ జి ఎస్ నిధుల నుండి మంజూరైన రెండు గ్రామాల్లో రూ. 20లక్షల వ్యయం నిర్మించే నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గుర్జకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూములపై ఉన్న శిస్తులను మాఫీ చేసి, భూమి ఉన్న ప్రతి ఒక్క రైతుకు రూ.10వేల పెట్టుబడి సాయం అందించిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉంటు దండిగా పంటలు పండిస్తు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని తెలిపారు.సంక్షేమ పథకాల కు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

బీఆర్ఎస్ ను మూడు వర్గాలుగా విభజించిన పల్లా

జనగామ నియోజక వర్గంలో పల్ల రాజేశ్వర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ ని మూడు వర్గాలుగా విభజించాడనీ, మనదంతా ఒకే ఒక వర్గం అది కేసీఆర్ వర్గమేనని తెలుసుకొని వెంటనే ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీకి క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి డిమాండ్ చేశారు.పార్టీకి వ్యతిరేకంగా నియోజక వర్గంలో రహస్య మంతనాలు జరుపుతున్నాడనీ, ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉల్లం పల్లి కరుణాకర్,గురుజకుంట సర్పంచ్ పుర్మ మమత రామ్ రెడ్డి, వేచరేణి సర్పంచ్ ఏనుగుల దుర్గయ్య, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశం , వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, సర్పంచు ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, ఎంపిటిసిలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

3న రూ.530.73 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం లో ఈ నెల మూడున రూ 530.73 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకుమంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేపడుతున్నట్లు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రూ 300 కోట్లతో నిర్మాణం చేపట్టిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చుట్టున్న ఇరవై ఒక్క కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ మంత్రి ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అండర్ డ్రైనేజీ పూర్తి కావడంతో పనులు ప్రారంభిస్తున్నట్లు ఆయన అన్నారు. నల్ల వాగు గడ్డ మీద ఏర్పాటు చేసిన డంప్ యార్డ్ ను మంత్రి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గజ్వేల్ పట్టణంలో పత్తి మార్కెట్ యార్డును సుమారు మూడు కోట్లతో నిర్మించినట్లు ఈ పనులు పూర్తి కావడంతో ప్రారంభిస్తున్నట్లు ఆయన అన్నారు. ఐదు కోట్ల నిధులతో నిర్మించిన నూతన బస్టాండ్ ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఆదేవిధంగా మాతా శిశు కేంద్రం సుమారు 30 కోట్లతో నిర్మించగా పనులు పూర్తి కావడంతో మాతా శిశు కేంద్రాన్ని అందుబాటులో తీసుకొస్తున్నామన్నారు. గజ్వేల్ పట్టణంలో రాజు పార్కు పనులు పూర్తి కావడంతో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గజ్వేల్ పట్టణంలో. రూ 80 లక్షల నిధులతో చేపట్టిన అంబేద్కర్ భవనాన్ని మంత్రి ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. ములుగు మండలంలో సుమారు తొమ్మిది కోట్లతో నిధుల సహకారంతో నిర్మించిన సబ్ స్టేషన్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో కోట్లాది రూపాయల తో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు ఆయన అన్నారు. కొండపాక మండలంలో సమీకృత భవన సముదాయాన్ని రూ 8 కోట్లతో నిర్మాణం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల మూడవ తేదీన మంత్రి చేతుల మీదుగా మొత్తం 16 పనులను ప్రారంభిస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, గజ్వేల్ జెడ్పిటిసి మల్లేశం, జగదేవ్పూర్ మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నరేష్, మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మేరా, మీడియా ఇన్చార్జిలు హైమద్, శివకుమార్, నర్సింలు పాల్గొన్నారు.